


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 140

శుక్రవారం | 15 మార్చి 2024 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం


శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం శుద్ధ షష్ఠి రా.3.35, కృత్తిక రా.9.25 వ్యర్థం ఉ.9.46 నుంచి 11.19 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.35 నుంచి 9.23 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.20 వరకు

# 2029కి 'జమిలి'

## ఒకే దేశం..ఒకే ఎన్నిక



- జమిలిపై రాష్ట్రపతికి నివేదిక అందజేసిన కోవింద్ కమిటీ
- నివేదిక సమర్పించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
- జమిలి ఎన్నికలపై అధ్యయనం పూర్తి
- పలు అంశాలను స్పృశించిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ



వివరాలు-6లో

ఒక దేశం -ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్య సాధ్యాల) పై భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తి అయింది. ఈ కమిటీ తుది నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ కు కోవింద్ అందజేశారు. 2029లో దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యమేనంటూ కోవింద్ కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలు న్నాయని కమిటీ పేర్కొంది. లోక్ సభ, అసెంబ్లీ ల ఎన్నికలు ఒకసారి, మిగిలిన స్థానిక సంస్థల ఎన్నికలను మరోసారి నిర్వహిస్తే సముచితంగా ఉంటుందని కోవింద్ కమిటీ పేర్కొంది.



## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 335 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 149 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 3 శాతం వరకు పెరిగిన హెచ్‌సిఎల్ షేర్ విలువ

## ఎన్నికల బరి-'కమలం' గురి



3లో

- లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ
- నేడు మల్కాజ్‌గిరిలో రోడ్‌షో
- మెజారిటీ స్థానాలే లక్ష్యంగా అడుగులు

## లక్ష్యాలకు పదును

- రుణాలు ఇవ్వడం బ్యాంకర్ల సామాజిక బాధ్యత
- వ్యవసాయం మా ప్రభుత్వ ప్రాధాన్యత
- రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శించొద్దు
- ఈము రైతులకు వన్ టైం సెటిల్మెంట్ చేయండి
- స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలి
- పథకాలు సరే, లక్ష్యాలను చేరుకోవాలి
- స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3లో

రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ప్రైయివేటు హోటల్లో నిర్వహించిన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ 40వ త్రైమాసిక సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కూటమిని మట్టి కరిపిస్తాం

- ఒక్క గుర్తుండిపోయే పథకాన్ని చంద్రబాబు తీసుకురాలేదు
- బాబు పేరు చెబితే.. ఒక్క మంచి కూడా గుర్తుకురాదు
- దత్తపుత్రుడి పేరు చెబితే.. వివాహ వ్యవస్థను భ్రష్టుపట్టించిన మోసగాడు గుర్తొస్తాడు
- ఈబీసీ నేస్తం కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్



2లో

## ఇదేనా సంక్షేమం

- ఇంత నాసిరకమైన భోజనమా
- రూ.10తో టీ కూడా రాదు.. భోజనం ఎలా సాధ్యం
- విద్యార్థుల ఆరోగ్యాన్ని పట్టించుకోరా
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య



3లో

అంతా ఇంతే!




కూల్చివేతల భయమేమో సార్

## టీడీపీ దూకుడు

- ఈ లిస్టులో 34 మంది అభ్యర్థులకు చోటు
- పలుచోట్ల అభ్యర్థుల మార్పు
- వ్యూహాత్మకంగా చంద్రబాబు అడుగులు
- సర్వేచేసి సీట్ల కేటాయింపు
- అభ్యర్థులను మార్చిన నేపథ్యంలో సీనియర్ల అలక

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ జాబితాలో మొత్తం 34 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.



2లో

## మహిళా శక్తితో స్వయం ఉపాధికి ఆలంబన



- సహాయక సంఘాల మహిళలకు స్కూల్ యూనిఫామ్‌ల కుట్టు (స్టిచ్చింగ్) పనులు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వివరాలు-3లో

## అణచాలని చూస్తే తొక్కేస్తాం

- రాజకీయాల్లోకి వచ్చింది మార్పు కోసం
- ఇంకెవడూ బతకకూడదు... మా గుంపే బతకాలంటే కుదరదు
- జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ పవన్ ప్రసంగం

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయంలో శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు.



7లో




# వాలంటీర్లపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ జవహర్ రెడ్డి కీలక ఆదేశాలు

ఏపీలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డి వాలంటీర్ల విషయంలో జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలతో ముడిపడిన ఎలాంటి ప్రక్రియలోనూ వాలంటీర్లు పాల్గొనరాదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల నుంచి వాలంటీర్లను తక్షణమే తొలగించాలని సీఎస్ ఆదేశించారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే ఈసీ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టేనని అన్నారు. వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగానూ ఉండరాదని తేల్చి చెప్పారు. కాగా, రేపు ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తారని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచే కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో, సీఎస్ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏపీలో విపక్షాలు వాలంటీర్ల పాత్రపై ఎప్పటినుంచో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఏపీలో వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల సంఘానికి కూడా విజ్ఞప్తి చేశాయి. అటు, వాలంటీర్ల విషయంలో సీఈసీ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఫోరం ఏపీ హైకోర్టులో పిటిషన్ కూడా వేసింది. ఈ పిటిషన్ పై నిన్న విచారణ జరిగింది. ఎందుకు సీఈసీ ఆదేశాలను పాటించడంలేదని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. తగిన చర్యలు చేపట్టాలని ఏపీ సీఈవోను ఆదేశించింది. ఈ క్రమంలో, ఏపీ సీఎస్ నేడు వాలంటీర్ల విషయంలో ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

# రెండో జాబితా ప్రకటించిన టీడీపీ

**• ఈ లిస్టులో 34 మంది అభ్యర్థులకు చోటు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ జాబితాలో మొత్తం 34 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

**నరసన్నపేట** బొగ్గు రమణమూర్తి
**గాజువాక** పల్లా శ్రీనివాసరావు
**చోడవరం** కేఎస్ఎన్ఎస్ రాజు
**మాడుగుల–** పైలా ప్రసాద్
**ప్రత్తిపాడు** వరుపుల సత్యప్రభ
**రామచంద్రపురం** వాసంశెట్టి సుభాష్
**రాజమండ్ర రూరల్** గోరంట్ల బుచ్చయ్య చౌదరి
**రంపచోడవరం (ఎస్టీ)** మిర్యాల శిరీష
**కొవ్వూరు (ఎస్సీ)** ముప్పిడి వెంకటేశ్వరరరావు
**దెందులూరు** చింతమనేని ప్రభాకర్
**గోపాలపురం (ఎస్సీ) –** మద్దిపాటి వెంకటరాజు
**పెద్దకూరపాడు** భాష్యం ప్రవీణ్
**గుంటూరు వెస్ట్** పిడుగురాళ్ల మాధవి
**గుంటూరు ఈస్ట్** మహమ్మద్ నజీర్
**గురజాల** యరపతినేని శ్రీనివాసరావు
**కందుకూరు** ఇంటూరి నాగేశ్వరరావు
**మార్కాపురం** కందుల నారాయణరెడ్డి
**గిద్దలూరు** అశోక్ రెడ్డి
**ఆత్మకూరు** ఆనం రాంనారాయణరెడ్డి
**కొవ్వూరు** వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి
**వెంకటగిరి** కురుగొండ్ల లక్ష్మిప్రియ
**కమలాపురం** పుత్తా చైతన్య రెడ్డి
**ప్రొద్దుటూరు** వరదరాజుల రెడ్డి
**నందికొట్కూరు (ఎస్సీ)** గిత్తా జయసూర్య
**ఎమ్మిగనూరు** జయనాగేశ్వరరెడ్డి
**మంత్రాలయం** రాఘవేంద్రరెడ్డి
**పుట్టపర్తి** పల్లె సింధూరారెడ్డి
**కదిరి** కందికుంట యశోదా దేవి
**మదనపల్లి** షాజహాన్ బాషా
**పుంగనూరు** చల్లా రామచంద్రరెడ్డి (బాబు)
**చంద్రగిరి** పులివర్తి వెంకట మణిప్రసార్ (నాని)
**శ్రీకాళహస్తి** బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి
**సత్యవేడు (ఎస్సీ)** కోనేటి ఆదిమూలం
**పూతలపట్టు (ఎస్సీ)** డాక్టర్ కలికిరి మురళి మోహన్ లను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించింది.

కాగా తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ప్రకటించగా.. రెండో జాబితాలో 34 మంది అభ్యర్థులను ప్రకటించింది టీడీపీ. ఇప్పటి వరకూ మొత్తం 128 మంది అభ్యర్థులను ప్రకటించారు చంద్రబాబు నాయుడు. ఇక త్వరలోనే జనసేన, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించనున్నాయి.

# పిఠాపురం బరిలో పవన్ కల్యాణ్

**• జనసేనాని కీలక ప్రకటన • రామాంజనేయులకు భీమవరం టిక్కెట్**



మంగళగిరి: . జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే అంశంపై ఇన్నాళ్లూ నెలకొన్న ఉత్కంఠ వీడింది. తాను పిఠాపురం నుంచి బరిలోకి దిగుతున్నాని జనసేనాని స్వయంగా ప్రకటించారు. అధికారం కోసం కాదు.. మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 150 మందితో జనసేనను ప్రారంభించాం.. ఇవాళ 6.50 లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. ఒక ఆశయం కోసం వచ్చిన వాణ్ని ఓడిపోతే శూన్యమనిపించింది. అన్యాయం జరిగితే సగటు మనిషి తిరగబడేలా ధైర్యం ఇచ్చేందుకు వచ్చా. ఇంకెవరూ బతక్కూడదు.. మా గుంపే బతకాలనుకుంటే కుదరదు. వైకాపా, జగన్‌పై నాకు వ్యక్తిగతంగా ద్వేషం లేదు. కానీ, మమ్మల్ని తొక్కేస్తామంటే.. మేము తొక్కేస్తాం.కుటుంబంలోని ఒక వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే కుటుంబ సభ్యులందరినీ ఇబ్బంది పెడతారని చాలా మంది భయపెట్టారు. చట్టాలు అందరూ చెప్పే వారే.. కానీ ఎవరూ పాటించరు. అధికారంలో ఉన్న మనుషులు ఇంత క్రూరంగా ఉంటారా అనిపిస్తోంది. ఒక సమూహాన్ని ప్రభావితం చేసే వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే పుట్టగతులు ఉండవనుకున్నారు. పుట్టక ముందే చంపే పరిస్థితిని తీసుకొచ్చారు. నాపై దాడికి పాల్పడితే ఏం జరుగుతుందో మీ ఊహకే వదిలేస్తున్నా. ప్రజల కష్టాలు, కన్నీళ్లు నావే అనుకుని పనిచేస్తున్నా. నటుడిగా, ప్రజాభిమానం ఉన్న వ్యక్తిగా ప్రపంచమంతా తెలుసు. తగ్గే కొద్దీ ఎదుగుతాం తప్ప.. నాశనం ఉండదు. అప్పులు తెచ్చి వెల్ఫేర్ చేసుకుంటూ వెళ్లిపోతే. ప్రతి ఆటో డ్రైవర్, ప్రతి మహిళ.. శ్రీలంక అధ్యక్షుడి భవనాన్ని ఎలా వాడుకున్నారో తాడేపల్లి ప్యాలెస్‌ను కూడా అలాగే వాడుకుంటారు. శ్రీలంక అధ్యక్షుడికి పట్టిన గతి ఒక ముఖ్యమంత్రికి జరగదని గ్యారంటీ ఏంటి. జనం తిరగబడితే ఎలా ఉంటుందో ఆంధ్రా–తెలంగాణ సరిహద్దులో చూశారు. ప్రజలు తిరగబడితే ఎవరూ తట్టుకోలేరు అని పవన్ అన్నారు.

ఇప్పటి వరకు పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై రకరకాల ఊహాగానాలు వినిపించాయి. మరోసారి భీమవరం నుంచి బరిలోకి దిగుతారని వార్తలు వచ్చాయి. అయితే మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు జనసేనలో చేరడంతో ఆ ప్రచారానికి తెరపడింది. రామాంజనేయులకు భీమవరం టిక్కెట్ కేటాయించారు. ఇంతకుముందు కాకినాడ నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారని ప్రచారం జోరుగా సాగింది. జనసేనాని కాకినాడ టూర్ సమయంలో ఈ వార్తలు బాగా వచ్చాయి. గాజువాక నుంచి మళ్లీ బరిలోకి దిగుతారే చర్చ జరిగింది. అలాగే తిరుపతి నుంచి జనసేనాని పోటీ చేస్తారని ప్రచారం సాగింది. ఇలా చాలా నియోజకవర్గాల పేర్లు తెరపైకి వచ్చాయి. చివరికి పవన్ కల్యాణ్ పిఠాపురంను ఎంచుకున్నారు. 2019 ఎన్నికల సమయంలోనూ పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారని ప్రచారం సాగింది. అయితే ఆ ఎన్నికల్లో ఆయన భీమవరం, గాజువాక నుంచి పోటీ చేశారు. రెండోచోట్లా ఓడిపోయారు. గాజువాకలో పవన్ కల్యాణ్ పై వైసీపీ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి విజయం సాధించారు. భీమవరంలోనూ వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ .. పవన్ ను ఓడించారు. 2014 ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. టీడీపీ, బీజేపీ కూటమికి మద్దతు ఇచ్చారు. 2019 ఎన్నికల నాటికి టీడీపీ, బీజేపీలతో స్నేహానికి గుడ్ బై చెప్పారు. ఒంటరిగా బరిలోకి దిగారు. పార్టీ అధ్యక్షుడే రెండు చోట్లా ఓడిపోయారు. జనసేన ఒకే ఒక్క సీటు గెలిచింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలు నుంచి రాపాక వరప్రసాద్ జనసేన తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే కొంతకాలానికే ఆయన వైసీపీ కండువా కప్పుకున్నారు. 2019లో ఓటమి తర్వాత పవన్ కల్యాణ్ బీజేపీకి దగ్గరయ్యారు. ఆ తర్వాత టీడీపీతోనూ స్నేహహస్తం మళ్లీ అందుకున్నారు. తొలుత టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదిరింది. ఆ తర్వాత బీజేపీతోనూ పొత్తు కుదరడంలో పవన్ కల్యాణ్ కీలకంగా వ్యహరించారు. అయితే పవన్ కల్యాణ్ ఎంపీగానూ బరిలోకి దిగుతారని వార్తలు షికారు చేశాయి. జనసేనాని కాకినాడ నుంచి ఎంపీగా బరిలోకి దిగుతారని ప్రచారం జరిగింది. ఈ అంశంపైనా పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చేశారు. తాను ఎంపీగా పోటీ చేయడంలేదని ప్రకటించారు.

# వంచన, దగాకు మారు పేరు చంద్రబాబు

**• ఒక్క గుర్తుండిపోయే పథకాన్ని చంద్రబాబు తీసుకురాలేదు • చంద్రబాబు పేరు చెబితే.. ఒక్క మంచి కూడా గుర్తుకురాదు • దత్తపుత్రుడి పేరు చెబితే.. వివాహ వ్యవస్థను భ్రష్టుపట్టించిన మోసగాడు గుర్తొస్తాడు • ఒకరికి విశ్వసనీయత, మరొకరికి విలువలు లేవు**

**• ఈబీసీ నేస్తం కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్**



అమరావతి బ్యూరో/ప్రతినిధి : నంద్యాల జిల్ల బనగానపల్లెలో వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. చంద్రబాబు పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు ఆయన చేసిన వంచన గుర్తొస్తుందని అన్నారు. పొదుపు సంఘాల మహిళలకు ఆయన చేసిన దగా గుర్తొస్తుందని దుయ్యబట్టారు. అసలు చంద్రబాబు పేరు చెబితే.. ఒక్క మంచి కూడా గుర్తుకు రాదన్నారు. ఒక్క గుర్తుండిపోయే పథకాన్ని బాబు తీసుకురాలేదని సీఎం జగన్ విమర్శించారు. ఇక దత్తపుత్రుడి పేరు చెబితే.. అక్కాచెల్లెమ్మలకు వివాహ వ్యవస్థను భ్రష్టుపట్టించిన మోసగాడు గుర్తొస్తాడని, ఐదేళ్లకొకసారి కార్లను మార్చేసినట్లు భార్యలను మార్చే ఓ మ్యారేజ్ స్టార్ అని జనసేనానిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకరికి విశ్వసనీయత, మరొకరికి విలువలు లేవు. ఇలాంటి వీళ్లు మూడు పార్టీలుగా.. కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని జగన్ అన్నారు. ఇది ముమ్మాటికీ మీ బిడ్డ మీదకు కాదు.. పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నారని పేర్కొన్నారు. 2014లో ఇదే ముగ్గురు ఒక కూటమిగా మన ముందుకు వచ్చారని ఈ సందర్భంగా సీఎం జగన్ గుర్తు చేశారు. ఇదే పవన్ బీజేపీతో కలిసి ఇప్పుడు చెబుతున్నట్లే.. అప్పుడు మోసపూరిత హామీలు ఇచ్చారన్నారు. వాగ్దానాలపై చంద్రబాబు సంతకం పెట్టి మరీ మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు గత ఎన్నికల్లో ఒక్క మేనిఫెస్టో హామీ అయినా అమలు చేశారా? అని జగన్ ప్రశ్నించారు.

***జగన్నాథగట్టులో 'నేషనల్ లా యూనివర్సిటీ' పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్***

సీఎం జగన్ గురువారం రాయలసీమ పర్యటనకు విచ్చేశారు. కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురం జగన్నాథగట్టులో జాతీయ లా యూనివర్సిటీ పనులకు శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. లా యూనివర్సిటీ పైలాన్ ను కూడ ఆవిష్కరించారు. 150 ఎకరాల్లో రూ.1,011 కోట్ల వ్యయంతో ఈ న్యాయశాస్త్ర విశ్వవిద్యాలయ నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ తో పాటు మంత్రి బుగ్గన, మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి, ఏపీ లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# హింసకు తావు లేని ఎన్నికలే లక్ష్యం

**• ఎక్కడా రీ పోలింగ్ జరగరాదు**

**• రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా**

శ్రీకాకుళం, మార్చి 13 : రానున్న సార్వత్రిక ఎన్నికలు హింసకు తావు లేకుండా , రీ పోలింగ్ జరిగే అవకాశం ఇవ్వకుండా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఆయన బుధవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డా మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రానున్న ఎన్నికల నిర్వహణకు రూపొందించిన పటిష్ఠ ప్రణాళికలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఈవీఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం, పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై క్రమ పద్ధతిలో రూపొందించిన ప్రణాళికను అలాగే అమలు చేయాలని అన్నారు. సాధారణ ఎన్నికలలో ప్రధానంగా శాంతిభద్రతలు, సరిహద్దు వద్ద చెక్ పోస్టుల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ మరింత పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా వెబ్ కాస్టింగ్, ఎన్నికల సీజర్, ఎన్నికల్లో ఉపయోగించే పలు దరఖాస్తులపై కీలక సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలలోనే ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే పలు సమావేశాల్లో చేసిన సూచనలను అత్యంత ముఖ్యమైనవిగా భావించాలని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నివేదించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సమాగ్రి, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సి విజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలలో సర్వ సన్నద్ధంగా ఉన్నామని సమగ్రంగా వివరించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి అన్ని రకాల దరఖాస్తులు 2956 పరిష్కరించాల్సి ఉందని, గడిచిన వారం రోజుల్లోనే 1845 కొత్త దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్తగా 2,82,688 ఓటరు కార్డులకు గాను 2.55 లక్షలు కార్డులు చేరుకున్నాయని, వీటిలో 1,91,978 కార్డులను పోస్టల్ శాఖ ద్వారా డిస్పాచ్ చేశామని, రానున్న మూడు రోజుల్లో శత శాతం పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి అదనపు ఎస్పీ ప్రేమ కాజల్, రెవెన్యూ అధికారి ఎం గణపతి రావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్, ఆర్డీవోలు సిహెచ్.రంగయ్య, భరత్ నాయక్, డుమా పీడీ చిట్టి రాజు, పలువురు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలం



అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచేందుకు చట్టం తీసుకొచ్చేలా కేంద్ర హోం శాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై చట్టం చేయాలని తాము పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది. తమకు కొన్ని పరిమితులు ఉంటాయని.. ఆదేశాలివ్వడం పిల్ వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఏపీ విభజన చట్టంలోని నిబంధనలను అనుసరించి రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు, కంపెనీలు, కార్పొరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహీంపట్నానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పోదిలి అనిల్‌కుమార్ హైకోర్టులో వేసిన పిల్ బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున న్యాయవాది కౌశిక్ వాదనలు వినిపిస్తూ.. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ప్రకటించి ఈ ఏడాది జూన్ 2తో పదేళ్లు పూర్తవుతాయన్నారు.

## ప్రత్తిపాటి శరత్‌కు బెయిల్ మంజూరు



అమరావతి: మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు ప్రత్తిపాటి శరత్ కు ఊరట లభించింది. పన్ను ఎగవేత అంశంలో మాచవరం పోలీసులు నమోదు చేసిన కేసులో ప్రత్తిపాటి శరత్ కు నేడు బెయిల్ లభించింది. విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు శరత్ కు బెయిల్ మంజూరు చేసింది. రూ.25 వేల చొప్పున రెండు పూచీకత్తులతో బెయిల్ ఇచ్చారు.జీఎస్టీ ఎగవేత, నకిలీ ఇన్ వాయిస్ లతో నిధులు మళ్లించారన్న అభియోగాలతో ఇటీవల విజయవాడ మాచవరం పోలీసులు ప్రత్తిపాటి శరత్ ను అరెస్ట్ చేశారు. శరత్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ ను విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు తిరస్కరించగా, పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, శరత్ ను కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదంటూ ఈ పిటిషన్ ను నిన్న హైకోర్టు కొట్టివేసింది.

## విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై కేఏ పాల్ పిటిషన్




విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ పై ఏపీ హైకోర్టు నేడు విచారణ చేపట్టింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏ దశలో ఉంది? ఉక్కు పరిశ్రమకు చెందిన భూములను విక్రయించారా? భూములు విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు? అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ మేరకు వివరాలు సమర్పించాలని విశాఖ ఉక్కు పరిశ్రమ సీఎండీని ఆదేశించింది. విశాఖ ఉక్కు పరిశ్రమను కొనుగోలు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని అడ్వొకేట్ జనరల్ ను ప్రశ్నించింది. పిటిషన్ లో పేర్కొన్న మేరకు భూముల విక్రయ పత్రాలు కోర్టు ముందుంచాలని కేఏ పాల్ కు హైకోర్టు సూచించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది.

## రగిలిపోతున్న పిఠాపురం టీడీపీ శ్రేణులు



జనసేనాని పవన్ కల్యాణ్ ఈసారి ఎన్నికల్లో పిఠాపురం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో, పిఠాపురం టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. పిఠాపురం నుంచి టీడీపీ టికెట్ ఆశిస్తున్న ఎస్వీఎస్ఎన్ వర్మ వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇక్కడ్నించి పోటీ చేస్తానని పవన్ ఇవాళ ప్రకటించడంతో, మాజీ ఎమ్మెల్యే వర్మ అనుచరులు ఆందోళనకు దిగారు. వర్మ అనుచరులు టీడీపీ జెండాలను, ఫ్లెక్సీలను దగ్ధం చేశారు. వర్మను పార్టీ మోసం చేసిందంటూ స్థానిక టీడీపీ శ్రేణులు నినాదాలు చేశాయి. పిఠాపురం టికెట్ ఎస్వీఎస్ఎన్ వర్మకే ఇవ్వాలంటూ ఆయన అనుచరులు డిమాండ్ చేస్తున్నారు.

## అమరావతిలో యూ–1 జోన్ ఎత్తివేసిన ఏపీ ప్రభుత్వం



అమరావతి:మరి కొన్ని రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఏపీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఎలాంటి షరతులు లేకుండా అమరావతిలో యూ–1 జోన్ ఉపసంహరించుకుంది. యూ–1 జోన్ ఎత్తివేస్తున్నట్టు నేడు గెజిట్ విడుదల చేసింది. అమరావతి ప్రాంతంలోని 178 ఎకరాల భూమిని రాజధాని అవసరాల నిమిత్తం నాడు యూ–1 జోన్ గా ప్రకటించారు. యూ–1 జోన్ లో ఉన్న ఆస్తుల అమ్మకం, కొనుగోలు, ఆ భూముల రిజిస్ట్రేషన్లు నిషిద్ధం. తాము అధికారంలోకి వచ్చాక యూ–1 జోన్ ఎత్తివేస్తామని 2019 ఎన్నికల వేళ వైసీపీ హామీ ఇచ్చింది. యూ–1 జోన్ ఎత్తివేత కోసం రైతులు 140 రోజుల పాటు దీక్ష చేపట్టారు. ఇటీవలే జయహో బీసీ సభలోనూ టీడీపీ అధినేత చంద్రబాబు యూ–1 జోన్ అంశాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి రాగానే యూ–1 జోన్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు.

## తెదేపాలో చేరిన కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్

అమరావతి: వైకాపాకు చెందిన కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ తెదేపాలో చేరారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు పసువు కండువా కప్పి సాదరంగా ఆయన్ను ఆహ్వానించారు. వైకాపాలో బీసీలకు అన్యాయం జరుగుతోందంటూ కొద్దిరోజుల క్రితం ఆ పార్టీకి సంజీవ్‌కుమార్ రాజీనామా చేశారు.
తెదేపాలో చేరిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో ఉత్తుత్తి సామాజిక న్యాయమే జరుగుతోంది. అక్కడ బీసీలకు పదవులు ఉంటాయి కానీ అధికారాలు ఉండవు. కర్నూలు అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తెదేపాలో చేరా. నగరం నుంచి వలసలు నివారించలేకపోయాననే బాధ ఉంది. తాగునీరు కూడా ఇవ్వలేకపోయా. సీఎం అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టమే అని అన్నారు.



## బీజేపీ మెజార్టీ సీట్లు గెలుస్తుంది : మాజీ మంత్రి ఈటల

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీ మెజార్టీ సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఆయన జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం మహావీర్ హరిత వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత పలు ప్రాంతాల్లో ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశాన్ని అన్ని రంగాల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అభివృఎద్ధి చేస్తోందన్నారు. ప్రపంచ దేశాలన్నీ మన ప్రధానికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వారిని కోరారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటోందన్నారు. రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. ఆర్థిక వ్యవస్థలో ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న మన దేశాన్ని మోదీ ప్రభుత్వం అయిదో స్థానానికి తీసుకువచ్చిందని... ఇప్పుడు మూడో స్థానానికి తీసుకు వచ్చేందుకు పని చేస్తోందన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తీవ్రవాదుల దాడులు తగ్గాయన్నారు. వుల్వామా దాడి చేసిన వారిని సర్జికల్ స్ట్రైక్ చేసి హెచ్చరించారని తెలిపారు. రష్యా-ఉకయిన్ యుద్ధ సమయంలో భారత విద్యార్థులను క్షేమంగా తీసుకువచ్చారని గుర్తు చేశారు. 500 ఏళ్లుగా ఎదురు చూస్తున్న రామమందిర నిర్మాణం కల సాకారమైంద న్నారు. విజ్ఞతతో... ఆలోచించి ఓటు వేయాలని ఈటల రాజేందర్ కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నుంచి పోటీ చేశానని.. కానీ నమ్మినవారు తనను ఆగం పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.



# లక్ష్యాలకు పదును

● రుణాలు ఇవ్వడం బ్యాంకర్ల సామాజిక బాధ్యత ● వ్యవసాయం మా ప్రభుత్వ ప్రాధాన్యత ● రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శించొద్దు ● ఈము రైతులకు వన్ టైం సెటిల్మెంట్ చేయండి ● స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలి ● పథకాలు సరే, లక్ష్యాలను చేరుకోవాలి ● స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ● ఎస్ఎల్‌బిసి సమావేశానికి హాజరైన మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ప్రైయివేటు హోటల్లో నిర్వహించిన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ 40వ త్రైమాసిక సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈసందర్భంగా బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని ప్రాధన్యతగా తీసుకున్నదని అన్నారు. ప్రభుత్వం ప్రాధన్యతగా తీసుకున్న వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలను ముందుకు తీసుకుపోవడానికి బ్యాంక్లరు సైతం సహకరించాలని కోరారు. గత పాలనలో చాలా మంది రైతులవి ఇర్రెగ్యులర్ ఆకౌంట్గా మారాయని వారికి ఫ్రెష్గా రుణాలు ఇవ్వాలన్నారు. రుణాలు ఇచ్చే విషయంలో రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శిస్తే సాగు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రుణ భారం తీరక అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. రైతుల పట్ల మానవీయ కోణంలో బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయం, హౌసింగ్, విద్యకు ఇచ్చే రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపుల విషయంలో బ్యాంకర్లు వన్ టైం సెటిల్మెంట్ చేయాలని కోరారు. రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. స్వయం ఉపాధి కొరకు యువతకు రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వలన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రూపాయలను వడ్డి లేకుండ రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇప్పించబోతున్న కార్యాక్రమానికి సహకరించాలని కోరారు. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఆంధ్ర బ్యాంకు డైరెక్టర్ గా తాను ఉన్న సమయంలో విద్య రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభం అయ్యాయని, 20 ఏండ్లు అవుతున్న ఆ రుణాల జారీలో ప్రగతి కనిపించడం లేదన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి సంపదను కింది వర్గాలకు తీసుకెళ్లిందన్నారు. సంపద సృష్టికర్తలకు బ్యాంకర్లు తోడ్పాటు అవ్వడం వల్ల తెలంగాణ ధనిక రాష్ట్రంలో సృష్టించే సంపద ప్రజలకు పంచవచ్చని వివరించారు. పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఆవుటర్ రింగ్ రోడ్డు మధ్యన ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చోయబోతున్నదని తెలిపారు. వీటి మధ్యన పరిశ్రమల స్థాపన పెద్ద ఎత్తున ఉండబోతుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రజలకు ప్రాధాన్యత ఉన్న పథకాలను గుర్తించి వాటిని ముందుకు తీసుకెళ్లడానికి బ్యాంకర్లు సహకరించాలన్నారు. రుణాలు ఇచ్చే విషయంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశ సంపద రైతులని, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానం వ్యవసాయమన్నారు. దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి పోతే ఆహారం కొరత ఏర్పడే ముప్పు ఉందన్నారు. అందుకనే రైతులను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో విచిన్నమైన వ్యవస్థలను సరి చేసి ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చాలని లక్ష్యంతో అంకితభావంతో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ఆ లక్ష్యాలను చేరుకునే విధంగా బ్యాంకర్ల పనితీరు ఉండాలని సూచించారు. రాష్ట్రంలో డిమాండ్ కు తగ్గట్టుగా పాల ఉత్పత్తి లేదని, పాడి పరిశ్రమ నెలకొల్పడానికి ముందుకు వచ్చే రైతులకు బ్యాంకర్లు రుణాలు ఇచ్చి ప్రోత్స హించాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ నిబద్ధతగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కావొద్దని హితవు పలికారు. వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తే సమాజాన్ని విచ్ఛిన్నం చేసినట్టే అవుతుందన్నారు. ఆనంతరం పట్టు గూళ్ల పెంపకం రైతులకు 1, 83, 41,000 రూపాయల ప్రోత్సాహక ఇన్సెంటివ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, ఎస్బిఐ సీజీఎం రాజేష్కుమార్, ఎస్ఎల్బిసి కన్వీనర్ మిత్ర, నాబార్డ్ జీఎం పిపి ఉషా, అధికారులు శారధ, జగదీష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరి - 'కమలం' గురి

● లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ● నేడు మల్కాజ్‌గిరిలో రోడ్‌షో

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: త్వరలో లోక్సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బిజెపి దూకుడు పెంచింది. ఈసారి మళ్లీ కేంద్రంలో అధికారంలోకి రావాలన్న దృాఎఢ సంకల్పంతో ఉన్న బిజెపి తెలంగాణ రాష్ట్రంపై ప్రధానంగా ఫోకస్ చేస్తుంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ రేవు హైదరాబాద్ కు రానున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రెండవసారి రాష్ట్రానికి రావడం తెలంగాణపై బీజేపీకి ఉన్న ఫోకస్ ను ఇట్టే చెబుతోంది.

శుక్రవారం నుండి మూడు రోజులపాటు ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. శుక్రవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మల్కాజ్ గిరిలో రోడ్ షో నిర్వహించనున్నారు. మీర్జాల గూడా నుంచి మల్కాజ్గిరి వరకు ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించటానికి బిజెపి నేతలు భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. మల్కాజ్గిరి లోక్సభ పరిధిలో 1.3 కిలోమీటర్ల మేర ప్రధాన మంత్రి రోడ్ షో జరగనుంది. ఇక మార్చి 16వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోడీ నాగర్ కర్నూల్ లో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అలాగే మార్చి 18వ తేదీన జగిత్యాలలో జరుగుతున్న భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో రెండు చోట్ల కూడా ప్రధాని మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడానికి బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి.

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను సక్సెస్ చేయడానికి, మోడీ మేనియా మరోమారు దేశంలో ఉందని ప్రూవ్ చేయడానికి తెలంగాణ బిజెపి శ్రేణులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ, పార్టీ శ్రేణులలో, కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. తెలంగాణపై బిజెపి అగ్రనాయకత్వం బోలెడు ఆశలు పెట్టుకున్న నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో మూడు రోజులపాటు పర్యటించనున్నారు. మరి మోడీ పర్యటనలు బిజెపికి ఏమాత్రం లాభం చేకూరుస్తాయి? గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాని క్రమంలో వచ్చే లోక్సభ ఎన్నికలలో బిజెపి తెలంగాణలో ఏ మేరకు సక్సెస్ అవుతుందనేది తెలియాల్సి ఉంది.



# మహిళా శక్తితో స్వయం ఉపాధికి ఆలంబన



● సహాయక సంఘాల మహిళలకు స్కూల్ యూనిఫామ్‌ల కుట్టు (స్టిచ్చింగ్) పనులు
● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ ల కుట్టు పనులను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు అప్పగిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పనితీరు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల యూనిఫామ్ ల స్టిచ్చింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నేడు సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, గనులు భూగర్భ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, కమీషనర్ అనితా రాజేంద్రన్, పాఠశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, హ్యాండ్లూమ్స్ శాఖ కమీషనర్ అలుగు వర్షిణి తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోవు రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పాఠశాలల్లో గుణాత్మక మార్పు వచ్చేలా తీర్చిది ద్దాలని స్పష్టం చేశారు. ఇందుకు గాను, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిట్లకు పనులు అప్పగించాలని తెలిపారు. పనుల నిర్వహణకు ప్రతీ మండలానికి ఒక ఇంజనీరింగ్ విభా గాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, వారి పర్యవేక్షణలో పనులు నాణ్యతతోనూ, సకాలంలో పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు విధి, విధానాలను ఇప్పటికే ప్రకటించడం జరిగిందని, ఈ కమిటీలకు విలేజ్ ఆర్గనైజేషన్ లేదా ఏరియా లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షులు చైర్ పర్సన్ గా, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా వ్యవహరి స్తారని అన్నారు. విద్యా శాఖ పరిధిలోని స్కూల్ యూనిఫామ్స్, ఎస్.సి., ఎస్.టి, బీసీ,మైనారిటీ శాఖలకు చెందిన రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల పిల్లల స్కూల్ యూనిఫాం లనుకూడా స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం, 63,44,985 జతల స్కూల్ యూనిఫామ్ లు స్టిచ్చింగ్ చేయాల్సి ఉంటుందని అంచనా వేశామని, వీటిని పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం తెరిచేలోగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సి.ఎస్. ఆదేశించారు.

# ఇదేనా సంక్షేమం

● ఇంత నాసిరకమైన భోజనమా! ● రూ.10తో టీ కూడా రాదు.. భోజనం ఎలా సాధ్యం
● విద్యార్థుల ఆరోగ్యాన్ని పట్టించుకోరా! ● వెంటనే మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ పెంచాలి
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోక పోవడం దారుణం అని జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు పది రూపాలయతో టీ కూడా రాదని, అదే పది రూపాయలతో భోజనం ఎలా సాధ్యమని అయన ప్రశ్నించారు. పెరిగిన ధరల ప్రకారం రాష్టంలోని 8 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్, గురుకుల పాఠశాల, కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని అలాగే 16 లక్షల కాలేజీ విధ్యార్థుల స్కాలర్ షిప్ లు పెంచాలని పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం పెరిగిన ధరల ప్రకారం మెస్ ఛార్జీలు/స్కాలర్ షిప్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ విద్యానగర్ బీసీ భవన్ నందు మహా దీక్షా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా కృష్ణయ్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా విధ్యార్థులను ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ మెను పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయి. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం. సంబంధిత కమిషనర్లు ఒకనాడు కూడా హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల సాదక బాధకాలు తెలుసుకోవడం. లేదు. మనం పోరాడకపోతే మన హాస్టళ్ళ పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. హోటల్ లో ఒక పూట భోజనం 80 రూపాయలు ఉంది. కాని హాస్టల్ విద్యార్థులకు వూటకు 10 రూ. లకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. భావి భారత పౌరులకు, కాబోయే డాక్టర్లకు, ఇంజినీర్లకు, శాస్త్రవేత్తలకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు వూటకు 10 రూ. ల నాసిరకం భోజనం పెడితే భావి భారత పౌరులు ఎలా అభివృఎద్ధి చెందుతారని ప్రశ్నించారు. ఎదిగే-చదివే వయస్సులో నాసిరకం ఆహారం పెడితే జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. ఉద్యోగుల జీతాలు రెండు సార్లు పెంచారు. శాసనసభ్యులు, మంత్రుల జీతాలు మూడురెట్లు పెంచారు. వృాఎద్ధాప్య ఫెన్షన్లను ఐదు రెట్లు పెంచారు. కాని ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు /మెస్ చార్జీలు పెంచలేదు. ప్రస్తుతం ఇస్తున్న స్కాలర్ షిప్ లు / మెస్ చార్జీలు 6 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. అప్పటి పెంపుదల కూడా శాస్త్రీయంగా లేదు. యూనివర్సిటీ విద్యార్థులు మెస్ బిల్లు రూ 2800/- లు వస్తుంటే స్కాలర్షిప్లు రూ 1500 లు మంజూరు చేస్తున్నారు. పైగా ఈ మధ్య కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్ షిప్ లు /మెస్ చార్జీలు పెంచవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సుధాకర్, నందగోపాల్, చంద్రశేఖర్ గౌడ్, నరసింహ గౌడ్, జి. కృష్ణ యాదవ్,రాందేవ్ మోదీ, హరీష్, నిఖిల్, ప్రవల్లిక, ఉమా, రిసీతా ఝాన్సీ శ్రీ, స్వాతి, యామిని, తదితరులు పాల్గొన్నారు

## టీఎస్‌ను టీజీగా మారుస్తున్నాం

● నేటి నుంచి వెహికిల్స్ రిజిస్ట్రేషన్ టీజీ మీదనే
● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః శాసన సభ ఆమోదంతో టీఎస్‌ను టీజీగా మారుస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను అణిచివేసిందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం సమయంలో అందరూ టీజీ అని రాసుకున్నామని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాసి టీఎస్ అని పెట్టారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక శాసనసభ తీర్మానం మేరకు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీఎస్‌ను టీజీగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి కేంద్రానికి కూడా లేఖను పంపించామన్నారు. శుక్రవారం నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వెహికిల్స్ అన్నీ టీజీ మీదనే అవుతాయన్నారు.

## బీఆర్ఎస్‌కు షాక్

● డీకే శివకుమార్‌ను కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డి ● త్వరలో కాంగ్రెస్‌లో చేరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిశారు. తన అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి, తనయుడు భద్రారెడ్డితో కలిసి బెంగళూరు వెళ్లిన మల్లారెడ్డి... అక్కడే కాంగ్రెస్ నాయకుడితో భేటీ అయ్యారు. ఇటీవల మల్లారెడ్డి అల్లుడికి సంబంధించిన కాలేజీ భవనాలను అధికారులు కూల్చి వేసిన విషయం తెలిసిందే. చెరువును ఆక్రమించి కట్టారనే ఆరోపణలతో వాటిని కూల్చేశారు. మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. పార్టీలో చేర్చుకునే విషయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో ఆయన కర్ణాటక నేత ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. తాను పార్టీ మారేది లేదని ఇటీవలే మల్లారెడ్డి స్పష్టం చేశారు. అంతలోనే బెంగళూరుకు వెళ్లి మరీ కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బీజేపీకి షాక్ : కాంగ్రెస్‌లోకి జితేందర్ రెడ్డి!



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్ర బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్ ఆశించిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డికి బీజేపీ మొండి చేయి చూపడంతో ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో జితేందర్ నివాసానికి గురువారం సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. సీఎంతో చర్చల అనంతరం కాంగ్రెస్‌లోకి రావడానికి జితేందర్ సుముఖత వ్యక్తం చేశారు. బీజేపీ నుంచి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి షాక్‌నిస్తూ ఆ టికెట్‌ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయించారు. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన జితేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

## తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురిలో ఇద్దరు ఐఏఎస్‌లకు పోస్టింగ్లు రాగా.. ఒకరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రెటరీగా శివలింగయ్య ఐఏఎస్ నియమితులయ్యారు. అలాగే వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ ఐఏఎస్‌ను వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యారు. వీరితో పాటు బీసీవెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్న మల్లయ్య బట్టు.. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ఎండీగా నియమితులయ్యారు.

## బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అన్న వారిని చెప్పుతో కొడతాం

మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే అన్న వారిని చెప్పుతో కొడతామని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం చౌటుప్పల్ మండలం ఆరెగూడెం, లింగోజి గూడెం గ్రామాల్లో బూర నర్సయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాకంటే ముందున్న ఎంపీలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు భువనగిరి అభివృద్ధిపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా. భువనగిరిలో బీజేపీ గెలవకపోతే శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తా. నీకు దమ్ము ధైర్యం ఉంటే నీ మంత్రి పదవికి రాజీనామా చేస్తావా కోమటిరెడ్డి వెంకటరెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు వర్తమానంలో లేదు.. భవిష్యత్తులో కూడా ఉండదు అంటూ బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు.

# సంపాదకీయం



editpage@suryaa.com

నాటి పాతరాతి యుగం నుంచి నేటి ఆధునిక డిజిటల్ యుగం వరకు మనిషికి, నదీ జలాలకు విడదీయరాని అవినాభావ సంబంధం పెనవేసుకెని ఉంది. భూగ్రహ దేహానికి రక్తనాళాలుగా, జీవ నాడులుగా నదులు నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మానవ వికాసానికి కేంద్రాలుగా, ప్రాణికోటి ఉనికి చిరునామాలుగా నదులు, నదీ ప్రవాహాలు, పరివాహక ప్రాంతాలు ఎనలేని అమూల్య సేవలను అందిస్తున్నాయి. మానవ నాగరికత మ్మొగ్గలు తొడిగిన నాటి జనావాసాలన్నీ నేడు విశ్వవ్యాప్తంగా ప్రముఖ పట్టణాలుగా, వ్యాపార కేంద్రాలుగా వర్ధిల్లుతూ ప్రపంచ ప్రగతి రథానికి ఇంధనాలుగా ఉపకరిస్తున్నాయి. నీటి చక్రం(వాటర్ సైకిల్)లో నదుల ప్రాధాన్యత వెలకట్టలేనిది. ధరణిపై వెలసిన వృక్ష జంతుజాలాల ఉనికి, భూగర్భ జలాల ఊటలు, మానవాళి వ్యవసాయ సాధనకు నదీ ప్రవాహాలపైననే ఆధారపడి ఉంటున్నాం. మానవ వికాసంతో పాటు నదీజలాల సమస్యలు కూడా దేశాలు, ప్రాంతాల మధ్య నీటి యుద్ధ వాతావరణానికి కారణం అవుతున్నాయి.

అనాదిగా భారత సమాజంలో నదులను దేవతలుగా, నదీ స్నానాలు పాపాలను హరించే పుణ్యజలాలుగా నమ్ముతున్నాం. గంగా, సింధూ, యమున, బ్రహ్మపుత్ర, మహానది, కావేరి, గోదావరి, నర్మద, కృష్ణ లాంటి

## జీవకోటి దాహార్తి తీర్చుతున్న జీవ నదులు

అనేక నదులు, ఉప నదుల వెనుక దాగిన ఘన చరిత్రలతో పూజలు అందుకుంటున్నాయి. నదీజలాలతో జీవవైవిధ్య పరిరక్షణ, వ్యవసాయం, భూగర్భజలాలు, తాగునీరు, ఉపరితల రవాణ, విద్యుత్ ఉత్పత్తి, సకల జీవుల సంరక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఇలాంటి జీవనాడులైన ప్రపంచ నదుల్లో ప్రతి రోజు 2 మిలియన్ల టన్నుల మురికి నీరు, పారిశ్రామిక/వ్యవసాయ వ్యర్థాలు చేరుతూ నదీజలాలను గరళ కేంద్రాలుగా మార్చుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాదాపు 80 శాతం మురికి నీరు, పారిశ్రామిక, వ్యవసాయ వ్యర్థాలు నదులలో కలుస్తున్నాయనేది వాస్తవం.

నదీజలాల పరిరక్షణ నిమిత్తం 1997 మార్చిలో బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ సమావేశ తీర్మానం ప్రకారం 1998 నుంచి ప్రతి ఏటా 14 మార్చి రోజున 'అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్)' జరుపుకోవడం జరుగుతోంది. మానవ ఉనికి ప్రమాదకరంగా మార్చుతున్న డ్యామ్‌ల నిర్మాణాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడంతో పాటు ఆరోగ్యకర వాటర్‌షెడ్ నిర్మాణాలు, సుస్థిర నదీ జలాల నిర్వహణ లాంటివి చేపట్టాలనే అవగాహన నిర్వహించాలి. అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం వేదికగా నదుల ప్రాధాన్యతలను వివరించే ఫోటోల ప్రదర్శనలు, ప్రచార మాధ్యమాల్లో ఉపన్యాసాలు, నదులను దేవతలుగా భావించడం, నదీజలాల సద్వినియోగం, నదుల ప్రయోజనాల వివరణలు లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. మానవులకు హక్కులు, బాధ్యతలు ఉన్నట్లే, నదులకు కూడా జీవికి దప్పిక తీర్చే బాధ్యతతో పాటు స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా ప్రవహించే హక్కులు ఉంటాయని మరువరాదు. "అందరికీ నీరు (వాటర్ ఫర్ ఆల్)" అనే నినాదంతో 27వ అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం-2024 ఘనంగా నిర్వహిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రజా సంఘాలు, సంస్థలు, వ్యక్తులు నదీ జలాల కోసం చేస్తున్న విచ్ఛిన్నకర ఆలోచనలకు, అనాలోచిత ప్రాజెక్టులు/డ్యామ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమ గళాలను వినిపించాల్సిన సంధికాలంలో ఉన్నాం. నదీజలాల పరిరక్షణ, సమర్థవంతమైన నిర్వహణతోనే మానవాళి సమగ్రాభివృద్ధి సాధ్యమని కళ్ళు తెరవాల్సిన సమయమిది. నదులను పరిరక్షించుకుంటూ, నదీజలాలను సద్వినియోగం చేసుకుంటూ, పర్యావరణ విచ్ఛిన్నకర డ్యామ్‌ల నిర్మాణాలను వ్యతిరేకించడం జరుగుతోంది. ఇండియాలో జరిగిన 'నర్మద బచావో ఆందోళన్' ఉద్యమం మనకు ఇంకా గుర్తుంది. నదీజలాల పరిరక్షణ, సమర్థవంతమైన నిర్వహణలను చర్చించేందుకు ప్రపంచ వేదికగా 14 మార్చిన 'అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ రివర్స్)' పాటించుట జరుగుతుంది. వాతావరణ సంక్షోభాలు, వరదలు, కరువులు, తీవ్ర నీటి కొరత లాంటి సమస్యల నేపథ్యంలో నదీజలాల పరిరక్షణ ప్రభుత్వాల, ప్రజల కనీస బాధ్యత అయ్యింది. స్వార్థం మానవుడి విధ్వంసకర దురాలోచనలతో నదీజలాల స్వేచ్ఛ ప్రవాహం, పరివాహక భూభాగాలు, అడవుల ఉనికి, జీవజాతుల భద్రత ప్రమాదంలో పడింది. మానవాళి ఉనికికి పునాదులుగా ఆరోగ్యకర భూగ్రహంతో పాటు శుద్ధ జలాల లభ్యత నిలుస్తున్నాయి.

గంగా నదిని దేవతగా పూజించే సమాజం మనది. గంగోత్రా వద్ద ప్రారంభమైన శుద్ధ గంగా నది భారతంలో ప్రవహిస్తూ తీవ్ర కాలుష్యా జలాలకు నెలవుగా మారుతున్నది. దీనిని గమనించిన భారత ప్రభుత్వం 20,000 కోట్లను వెచ్చించి 'నమామి గంగా ప్రోగ్రామ్'లో భాగంగా జాతీయ గంగా నది కాలుష్యాలను కట్టడి చేస్తూ, పుణ్య గంగా స్వచ్ఛత పరిరక్షణకు నడుం బిగించడం హర్షదాయకం. 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా'లో భాగంగా 341 ప్రాజెక్టులు చేపట్టనుండగా, నేటికి 147 ప్రాజెక్టులు (43 శాతం) పూర్తి చేయడం జరిగింది.

ప్రమాదకర ఆనకట్టలను తొలగించి నదీ ప్రవాహాలను పునర్ స్థాపితం చేయడానికి పూనుకోవాలి. అభివృద్ధి పేరుతో నదులపై అనాలోచిత ఆనకట్టలు కట్టడం, నదీజలాల పంపకాల కోసం దేశాలు/ప్రాంతాలు గొడవలకు దిగడం సర్వసాధారణం అయ్యింది. తాగు/సాగు నీరు, జీవుల దప్పిక తీర్చడం, జీవ జలావరణాలను కాపాడడం మన తక్షణ కర్తవ్యంగా భావించాలి. రక్తనాళాలు లేని దేహం, నదులు ప్రవహించని భూభాగం శవ సమానం అని తలచాలి. మన నదులను జాతీయ ఆస్తులుగా పరిరక్షించుకుంటూ, నదీ కాలుష్యాలను తగ్గించుకుంటూ, నదుల నిర్వహణ పట్ల దృష్టిని కేంద్రీకరిద్దాం. నదులను అమూల్య సహజ జాతి సంపదలుగా గుర్తిస్తూ, ప్రపంచ ప్రగతి రథం చక్రాలపై జోరుగా హుషారుగా పయనిద్దాం.

# ఐదేళ్ల పీడకల నుంచి మేల్కొనే తరుణం!

■ మరో రూ.20వేల కోట్లు అప్పు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం ■ మేనిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చామని బొంకులు ■ ఇన్నాళ్లు నొక్కింది సంక్షేమ బటన్ కాదు, మోయలేని భారం మోపే బటన్ ■ రాజ్యాంగ ఉల్లంఘనలు, కోర్టు ధిక్కరణలు, మానవ హక్కుల హననాలు, ■ విచ్చలవిడి అవినీతి, పారదర్శకతకు వేసిన పాతరలు ఎన్నొఓ ఎన్నెన్నో



సి. రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపి శాసనమండలి



మార్చి 31, 2024 నాటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 5 బడ్జెట్ల కాలం ముగుస్తు న్న ది. ఎన్నికల ప్రక్రియ మొదలై ఫలితాలు వెలువడే మరో రెండు నెలల వ్యవధి వరకు మధ్యంతర బడ్జెట్తో ఈ ప్రభుత్వం నడుస్తుంది. ఈ రెండు నెలలకు కూడా మరో రూ.20వేల కోట్లు అప్పు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైపోయింది. రాష్ట్ర ప్రజలను మరోసారి తీర్పు కోరుతున్న వైఎస్ జగన్మోహన్రెడ్డి తన పాలనలోని ఇటువంటి ఘోర వైఫల్యాలను, పాపాలను కప్పిపుచ్చి నవరత్నాలు అమలు చేశామని, ఎన్నికల మేనిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చామని బొంకుతున్నారు. ఏమాత్రం సిగ్గుపడకుండా.. 'మీ ఇంట్లో మంచి జరిగితే ఓట్లు వేయండి' అని ప్రజలను కోరుతున్నారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారి కాకిలెక్కల ప్రకారం.. మొత్తం కుటుంబాలలో 45శాతం మందికి ఏదో ఒక రూపంలో నగదు బదిలీ చేశామని, అంచేత వారందరూ తమకే ఓట్లేస్తారని, దాంతో మరోమారు అధికారపీఠం అధిష్టించవచ్చునన్నది వారి దింపుడు కళ్లం ఆశగా ఉంది.

వాస్తవాలను గమనిస్తే.. జగన్ ఇన్నాళ్లు నొక్కింది సంక్షేమ బటన్ కాదు, ప్రజలపై మోయలేని భారం మోపే బటన్ మాత్రమేనని అర్థమవుతుంది. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 51 పైసల అప్పు ఉందని ప్రతియేటా రాష్ట్ర బడ్జెట్లను ఆడిట్ చేస్తున్న కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. ఈ ఐదేళ్లల్లో వైఎస్ జగన్ ప్రభుత్వం దారుణమైన దుర్మార్గపు పనులెన్నో చేసింది. అన్నింటికంటే ఎక్కువగా ఆర్థిక నిర్వహణలో జగన్ ప్రభుత్వం దుర్మార్గమైన తప్పులు చేసిందని 'కాగ్' ఎండ గట్టింది. యథేచ్ఛగా సాగిన రాజ్యాంగ ఉల్లంఘనలు, కోర్టు ధిక్కరణలు, మానవ హక్కుల హననాలు, విచ్చలవిడి అవినీతి, పారదర్శకతకు వేసిన పాతరలు.. వీటన్నింటికి మించి చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని ఘోరాలకు వైఎస్ జగన్ ప్రభుత్వం ఒడిగట్టింది. భారత రాజ్యాంగం అధికరణ 266 ప్రకారం బడ్జెట్ అనుమతి లేకుండా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీల్లేదు. అలాగే ద్రవ్య వినిమయానికి చట్టసభ ఆమోదం లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులు వినియోగించకూడదు. కానీ, ఈ రెండు రాజ్యాంగ బాధ్యతల్ని జగన్ సర్కార్ బేఖాతరు చేసిందని 'కాగ్' వెల్లడించింది. బడ్జెట్లో చూపకుండా ఆర్థిక లావాదేవీలు జరపడం మరో నేరం. కార్పొరేషన్ల ద్వారా సేకరించే రుణాలకు సంబంధించిన సమాచారాన్ని తొక్కిపెడుతూ వస్తున్నారు. కేంద్రం అందించే నిధులను నిర్దేశిత రంగాలలో ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు వాడటం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే.

ఇక, జగన్ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణలో చేసిన పాపాలు అన్నీ ఇన్నీ కావు. మొత్తం 5 బడ్జెట్లలో ప్రతిపాదించిన మొత్తం రూ.12,19,048 కోట్లు. ఇదే కాలంలో చేసిన మొత్తం అప్పులు రూ.8,10,000 కోట్లు. వెరశి ఈ ప్రభుత్వం ఐదేళ్లల్లో దాదాపు రూ.20లక్షల కోట్లు వ్యయం చేసినట్లు లెక్క. బడ్జెట్ అంచనాలకు అందుకోలేకపోయిన మొత్తాన్ని తీసివేసినప్పటికీ ఏడాదికి సగటున మూడున్నర లక్షల కోట్లు వ్యయం చేసి సాధించిన ఫలితాలేమిటో సమీక్షించాల్సిన అవసరం ఉంది.

2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) సగటు వృద్ధిరేటు 14.99% ఉండగా, 2019-24 మధ్య జీఎస్‌డీపీ సగటు వృద్ధిరేటు 10.93%కు పడిపోయింది. అంటే, రెండు ప్రభుత్వాల మధ్య వృద్ధిరేటులో 4% వ్యత్యాసం ఉంది. తెలుగుదేశం సాధించిన వృద్ధిరేటును కనీసం కొనసాగించి ఉంటే రాష్ట్ర ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగి ఉండేది. భారీగా అప్పులు తేవడం వల్ల కోశలోటు అదుపు తప్పింది. ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్మెంట్ (ఎఫ్ఆర్‌బీఎం) చట్టం ప్రకారం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో కోశలోటు 3% మించకూడదు. కోవిడ్ అనంతరం రాష్ట్రాలు కొన్ని రంగాలలో పన్నులు అదనంగా విధించాలనే నిబంధనతో కేంద్రం ఎస్ఆర్ఎంబీ పరిమితిని సడలించి 3.5% మేరకు అప్పులు చేసుకొనేందుకు వెసులుబాటు కల్పించింది. అయితే, దీనిని మించి రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో జీఎస్డీపీలో 3.6% మేర, 2023-24లో 3.8% మేర అప్పులు చేసింది. ఈ అప్పులపై వడ్డీలు చెల్లింపునకే ప్రతియేటా బడ్జెట్లో 14శాతం నిధుల్ని జమ చేస్తున్నారు. కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు సైతం భారీగా అప్పులు చేస్తున్నప్పటికీ.. ఆదాయం అందించే మౌలికరంగ ప్రాజెక్టులపై అత్యధికంగా ఖర్చు చేసి సానుకూల ఫలితాలు సాధిస్తున్నాయి. కానీ, అటువంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో లేదు. ఎంతో ఘనంగా చాటింపు వేసుకొంటున్న విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపులు 12.6% కాగా, దేశంలోని ఇతర రాష్ట్రాల సగటు వ్యయం 14.8%. ఇంధన రంగంలో ఏపీ కేటాయింపులు 2.1% అయితే, మిగతా రాష్ట్రాల సగటు 4.8%. రోడ్లు, భవన నిర్మాణ రంగంలో ఏపీ కేటాయింపులు 2.9% కాగా, ఇతర రాష్ట్రాల సగటు కేటాయింపులు 4.5%. రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులకు ఉపయోగించుకొంటున్న రాష్ట్ర పోలీసు వ్యవస్థపై చేస్తున్న కేటాయింపులు 2.9% కాగా, జాతీయ సగటు 4.3%గా ఉంది. పట్టణాభివృద్ధిలో కేటాయింపులు 3.1%గా ఉంటే, జాతీయ సగటు 3.5% రాష్ట్రంలో పోలవరంతో సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులు పడకేశాయి. కొన్ని ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పూయడానికి కూడా నిధులు లేక అధికారులు జేబులు తడుముకొంటున్న దారుణ పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో నెలకొంది. గుంటలు పడిన రోడ్లకు అతుకులు వేయలేక పోవడం ప్రభుత్వ వైఫల్యమా? నిర్లక్ష్యమా? ఈ ప్రభుత్వంలో చిన్న చిన్న పనులు చేపట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు భయపడిపోతున్నారు. సర్వీస్ ప్రొవైడర్లు ఏ పనికీ ముందుకు రావడం లేదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కాంట్రాక్టర్లకు, సర్వీసు ప్రొవైడర్లకు చెల్లించవలసిన రూ.95వేల కోట్ల మేర బిల్లుల్ని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టింది. ముందుగా పెట్టుబడి పెట్టి పనులు చేశాక, ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులపాలైన కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకొన్న దురదృష్ట సంఘటనలు ఈ ఐదేళ్లలో అనేకం జరిగాయి. సాధారణంగా కాంట్రాక్టర్లను ప్రభుత్వాలు బ్లాక్ లిస్ట్లో పెడతాయి. కానీ ఇక్కడంతా రివర్స్. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్ట్లో పెట్టారు. 'మీకు, మీ ప్రభుత్వానికో దండం' అంటూ చాలా మంది కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులు చేయడం మానుకొన్నారు. మౌలికరంగాలలో పనులు మందగించడం వల్ల లక్షలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. వారందరూ పొరుగు రాష్ట్రాలకు వలసలు పోయారు.

1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014 వరకు, ఆ తర్వాత ఐదేళ్ల విభజిత ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారందరూ 66 సంవత్సరాలలో చేసిన మొత్తం అప్పు రూ.3,62,375 కోట్లు కాగా, ఈ ఐదేళ్లలో జగన్ మోహన్రెడ్డి ఒక్కడే చేసిన అప్పు రూ.8,00,810కోట్లు. ఎన్నడూ లేని విధంగా ఎందుకు రాష్ట్రానికి ఈ దుర్గతి పట్టిందని ప్రశ్నించుకొంటే, రాష్ట్ర ఖజానాకు దఖలు పడాల్సిన ఆదాయ వనరులలో సింహభాగం అధికార పార్టీకి చెందిన కొందరు పెద్దల జేబుల్లోకి పోవడమేనన్న జవాబు లభిస్తుంది. ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులు లేకపోవడం వల్ల మద్యం అమ్మకాల ద్వారా లభించే ఆదాయంలో రాష్ట్ర ఖజానాకు భారీగా గండిపడుతోంది. ఇసుక వేలం పాటల ద్వారా, మైనింగ్ కాంట్రాక్టుల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. మరోపక్క పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో ఒక్కో ఎకరా రూ.5-10లక్షలు ఖరీదు చేసే భూముల్ని రూ.60-70లక్షల చొప్పున కొన్నారు. ప్రజల సొమ్మును రైట్రయల్గా దోచుకోవడంలో ప్రభుత్వ పెద్దలు కొత్త పుంతలు తొక్కుతున్నారు. మరోపక్క ప్రభుత్వంలో మితిమీరిన దుబారా. ఈ ఐదేళ్లల్లో కేవలం కోర్టు కేసుల వాదనలకి సంబంధించి రూ.5000కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఇక, సలహాదారులకు, సొంత పత్రిక, ఛానల్లో ప్రకటనలకు, వాలంటీర్ల జీతాలు, వారి గిఫ్టుకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇలా బయటకు తెలిసేవి కొన్ని, తెలియనివి ఎన్నో. ప్రతియేటా పెరుగుతున్న బడ్జెట్ పరిమాణం వెనుకనున్న అసలు గుట్టు ఏమిటంటే.. ప్రజల మీద అధిక భారం మోపి వారి ముక్కుపిండి పన్నులు వసూలు చేయడమే. ఈ ఐదేళ్లల్లో విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, యూజర్ ఛార్జీలు, వాహనాల రిజిస్ట్రేషన్ ఛార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైనవి పెంచడమే కాక చెత్తపన్ను, ఖాళీ స్థలాలపై పన్ను వంటి 24 రకాల పన్నుల బాదుడుతో ఏటా రూ.50,000కోట్ల భారం మోపారు.

కొన్ని వర్గాల ప్రజలను ఓటు బ్యాంకులుగా మలుచుకోవడానికి సమాజంలోని ఇతర వర్గాల ప్రయోజనాలను దెబ్బతీయడం స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ లేదు. ఏ ప్రభుత్వమైనా సమ్మిళిత అభివృద్ధి కోసం పాటుపడటమే లక్ష్యంగా పెట్టుకొంటుంది. కానీ సీఎం జగన్ స్టయిల్ వేరు. పేదలు, పెత్తందార్లు అంటూ సమాజాన్ని విడదీశారు. దిగువ మధ్యతరగతి, మధ్య తరగతి వర్గాలను శత్రువులుగా పరిగణిస్తున్నారు. పోనీ పేదలనైనా ఉద్ధరిస్తున్నారా? అంటే అదీ లేదు. పేదరికాన్ని రూపుమాపేందుకు, పేదవర్గాలను సాధికారుల్ని చేసే పథకం ఒక్కటీ ప్రభుత్వం అమలు చేయడం లేదు.

ఈ ఐదేళ్ల పాలనలో జగన్ మార్క్ దేనిలో కన్పిస్తోందంటే కరప్షన్లో, క్రిమినల్ పాలిటిక్స్లో, క్రూయాలిటీలో, కోర్టుల కంటెంప్టో! సీఎం జగన్కు బాధ్యత లేదు. బాంధవ్యాలు అసలే లేవు. సొంత బాబాయి హత్య కేసులో ముద్దాయిని రక్షించటానికి ప్రయత్నించడం, సొంత చెల్లెలిపై సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేస్తుంటే నిర్వికారంగా తనకేమీ పట్టనట్లు జగన్ చిరునవ్వులు చిందించడం చూసే వారికి ఆశ్చర్యం కలుగుతుంది. జగన్కు చట్టాల పట్ల గౌరవం లేదు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. రాష్ట్ర ప్రజానికి ఈ ఐదేళ్ల పాలన ఓ పీడకల! ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రజలదే!.

# కోటి ఆశలతో వెళ్తే కాటికి పంపుతున్నారు...!

■ అమెరికాలో పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతి ■ భారతీయులే లక్ష్యంగా కాల్పులు, హత్యలు ■ అవకాశాలు చేజారిపోతున్నాయని ఘాతుకాలు! ■ కోటాను కోట్లుగా పెరుగుతున్న తుపాకులు ■ అమెరికాలో బతుకు అంత శ్రేయస్కరం కాదన్న వాదనలు

- జి.కృష్ణమూర్తి
9493802010.



ప్రపంచంలో అగ్రరాజ్యంగా ప్రసిద్ధ పొందిన అమెరికాలో చావులు ఎప్పుడైనా, ఎక్కడైనా జరగొచ్చని తాజా సంఘటనలు రుజువు చేస్తున్నాయి. నాలుగు డబ్బులు వెనుకేసుకోవాలని, ఉన్నత చదువులు చదివి భాగ్యవంతులుగా తయారుకావాలని కోటి ఆశలతో అమెరికా వెళ్తున్న వారిని కిరాతకులు కాటికి పంపిస్తున్నారు. ఏళ్ళ నుంచి చోటుచేసుకుంటున్న ఇటువంటి దుర్ఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఘటనల్లో బలయ్యే వారు అధికంగా భారతీయులు ఉండడం మరింత విషాదానికి గురిచేస్తోంది. ఎన్నో ఆశలతో అమెరికా వెళ్తున్న వారి ప్రణాళికలు, అంచనాలు అన్నీ ఊహల వద్ద నిలిచిపోతున్నాయి. ఒక్క అమెరికాయే కాదు... ఆస్ట్రేలియా, చైనా వంటి ఇతర దేశాల్లోనూ భారతీయులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

అమెరికాలో తాజాగా ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని జోన్స్‌బోరోలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరికొందరు తీవ్రగాయాలపాలయ్యారు. అయితే, మృతులు వివరాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొద్ది రోజుల కిందట భారతీయ నృత్యకళాకారుడు అమర్‌నాథ్ ఘోష్ హత్యకు గురయ్యాడు. ఈయన కూచిపూడి, భరతనాట్య నృత్యకారుడు. తన డ్యాన్స్‌ను ప్రదర్శించడానికి పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లా నుండి అమెరికా వెళ్ళాడు. ఘోష్‌పై సెయింట్ లూయిస్ అకాడమీ, సెంట్రల్ వెస్ట్ ఎండ్ పరిసర ప్రాంతాల సరిహద్దు సమీపంలో కాల్పులు జరిగాయి. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రులు లేని అమర్‌నాథ్ సూరి పట్టణంలోని సుభాస్ పల్లిలో నివాసం ఉండేవాడు. అమర్‌నాథ్ ఘోష్ తల్లి మూడేళ్ళ కిందట మరణించింది. చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు.

భారత సంతతికి చెందిన ప్రవీణ్ రావూజీ భాయ్ పటేల్ కస్టమర్ కాల్పులకు బలయ్యాడు. పటేల్ అలబామ రాష్ట్రంలో మోటెల్(రోడ్డ పక్కన ఉన్న చిన్న హోటల్) యజమాని. అలాగే, భారత సంతతికి చెందిన సమీర్ కామత్ అనే 23 ఏళ్ల విద్యార్థి హత్యకు గురయ్యాడు. సమీర్ ఇండియానా రాష్ట్రంలోని పర్డ్యూ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశాడు. అతడికి అమెరికా పౌరసత్వం కూడా ఉంది. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నాడు. 2025లో తన పీహెచ్‌డీ పూర్తవ్వాల్సి ఉంది. ఇంతలోనే యూనివర్సిటీ సమీపంలో శవమై కనిపించాడు. ఆందోళన కలిగించే అంశమేమంటే, ఈ ఏడాదిలో అమెరికాలో భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం ఇది వరుసగా ఐదోసారి! ఇంకా... పర్డ్యూ వర్సిటీలో అనుమానాస్పద స్థితిలో భారతీయ విద్యార్థి మరణించడం ఇది రెండో ఘటన. నీల్ ఆచార్య అనే విద్యార్థి మృతదేహం యూనివర్సిటీ ప్రాంగణంలో పోలీసులు గుర్తించారు. నీల్ కనిపించడం లేదని తల్లి ఫిర్యాదు చేసిన కొన్ని గంటల్లోనే అతని మృతదేహాన్ని లభించింది. అంతకు ముందు వారం ఓహియో ప్రాంతంలో భారత సంతతికి చెందిన 19 ఏళ్ల శ్రేయస్ రెడ్డి ఇదే విధంగా మరణించాడు. జార్జియాలోని లిథోనియాలో హర్యానాకు చెందిన వివేక్ సైనీ అనే భారతీయ విద్యార్థిని ఓ వ్యక్తి సుత్తితో కొట్టి దారుణంగా చంపాడు. నిజానికి అక్కడి వారికి ఇతర దేశాలు, మరీ ముఖ్యంగా భారతీయులపై అక్కసు రోజు రోజుకు పెరుగుతోంది. ప్రతిభలో రాణించి, అక్కడి ఉద్యోగాలు, విద్యాలయాల్లో సీట్లు కైవసం చేసుకోవడమే ఇందుకు కారణంగా నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ విద్యార్థులు మాల్ కి వెళ్లాలన్న, షాపింగ్ చేయాలన్న భయపడుతున్నారు.

అమెరికాలో తుపాకీ సంస్కృతి అంటువ్యాధిలా వ్యాపిస్తోందని నిపుణులు వ్యాఖ్యనిస్తున్నారు. ఇది అక్కడి వారి జీవితంలో ఒక భాగమైపోయిందన్న విమర్శలూ లేకపోలేదు. కొన్ని సంఘటనలను పరిశీలిద్దాం...

- వర్జీనియా న్యూపోర్ట్ న్యూస్‌లోని తన పాఠశాలలోకి వెళ్ళిన ఆరేళ్ల బాలుడు... 9ఎంఎం హ్యాండ్‌గన్‌తో తనకు నచ్చని టీచర్‌ని కాల్చివేశాడు.
- లాస్ ఏంజిల్స్ సమీపంలోని మాంటెరీ పార్క్‌లోని ఒక డ్యాన్స్ హాల్‌లో సబ్‌మెషిన్ గన్ ఉపయోగించి ఒక వ్యక్తి 11 మందిని చంపాడు.
- ఉత్తర కాలిఫోర్నియా పట్టణంలోని హాఫ్ మూన్ బేలోని పుట్టగొడుగుల వ్యవసాయ క్షేత్రంలో మొత్తం ఏడుగురిపై కాల్పులు జరిగాయి. అందరూ మరణించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే సంఘటనలు కోకొల్లలు. తుపాకీ సంస్కృతి అమెరికా చరిత్రలో లోతుగా పాతుకుపోయింది. శతాబ్దాల కిందట ప్రత్యర్థులను తుది ముట్టించడానికి తుపాకీని వినియోగించేవారు. ఈ స్థితి... చివరికి ఆ దేశంలో ఉన్న పౌరులను బలితీసుకునే స్థాయికి పెరిగింది. తుపాకీల వినియోగంపై నిబంధనలు మారినా ఫలితాలు శూన్యం. ఇదిలావుండగా, పొలిటీఫాక్ట్ పరిశోధన ప్రకారం... 1968 - 2011 మధ్య అమెరికాలో సుమారు 1.4 మిలియన్ల తుపాకీ మరణాలు సంభవించాయి. ఎఫ్‌బీఐ లెక్కల ప్రకారం... 2000-2020 మధ్య కాలంలో 345 సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా 1,024 కంటే ఎక్కువ మంది మృతి చెందారు. 1,828 మంది గాయపడ్డారు. 2017లో లాస్ వెగాస్‌లో జరిగిన ఇటువంటి ఘోరమైన దాడిలో 50 మందికి పైగా మరణించగా, 500 మంది గాయపడ్డారు.

50 ఏళ్ల కిందట అమెరికాలో తొమ్మిది కోట్ల తుపాకులు ఉన్నట్టు సమాచారం. 2011 లెక్కల ప్రకారం.. 88 కోట్లకు పైగానే ఉన్నాయి. అంతేకాకుండా ఎక్కువశాతం మరణాలు గన్ కాల్చడం వల్లే జరుగుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ గన్ కల్చర్ ను అమెరికా ఎందుకు ఆపలేదన్న ప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది. అంతేకాకుండా దీనిని కొనసాగించడానికి కొందరు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారు. 2018లో ప్రపంచ వ్యాప్తంగా 3.9 కోట్ల తుపాకులు ఉన్నాయని స్విట్జర్లాండ్లోని స్మాల్ అర్మ్స్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో తెలిపింది. ఇందులో అమెరికాలోనే ప్రతి వందమంది పౌరుల్లో 120 తుపాకులు ఉన్నట్టు పేర్కొంది. అంటే ఇతర దేశాల్లో కంటే అమెరికాలోనే ఎక్కువ మంది తుపాకులు కలిగివున్నారన్నమాట! ఈ రెండేళ్లలో వీటి సంఖ్య మరింత పెరిగినట్టు తెలుస్తోంది. 2023 డిసెంబర్ ఆరోతేదీ నాటికి 12 సామూహిక కాల్పులు జరిగాయి. 1972 నుంచి కొద్ది కాలం వరకు 37 నుంచి 47 శాతం మధ్య తుపాకుల వినియోగం ఉండగా, 2023 సంవత్సరం నాటికి దాదాపు 42 శాతం కుటుంబాల వద్ద కనీసం ఒక తుపాకీ ఉందని స్టాటిస్టా రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికాలో గన్ కల్చర్ పెరిగిపోవడానికి నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్‌ఆర్‌ఏ) కారణమని తెలుస్తోంది. వీరు పెద్ద ఎత్తున డబ్బును కలిగి ఉన్నారని, రాజకీయ అండదండలతో గన్ మార్కెట్ ను విస్తృతం చేస్తున్నారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు జరిగింది చాలు... గన్ కల్చర్‌కి ఎండ్ కార్డ్ వేయండి అని సాక్షాత్తు అమెరికన్లే కోరుతుండడం ఇక్కడ గమనించాల్సిన అంశం.

న్యూఢిల్లీ, ముంబైల కంటే 2021-2022 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది విద్యార్థులు అమెరికా వెళ్లారని ఓపెన్ డోర్స్ నివేదిక తెలిపింది. ఆ కాలంలో అమెరికాలో చేరిన 2.6 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థుల్లో 75,000 మంది భారతీయులే కాగా, వీరిలో 30 శాతం మంది హైదరాబాద్‌కు చెందినవారేనని నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన 24 ఏళ్ల సాయిష్ వీరాను ఓహియోలోని గ్యాస్ స్టేషన్‌లో తుపాకీతో కాల్చి, హత్య చేశారు. విద్యార్థులు చదువు కోసం డబ్బు సంపాదించడంలో తప్పు లేదు. కానీ, ప్రమాదకర వాతావరణంలో పనిచేయకూడదని అమెరికాలోని తెలుగు విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వతంత్ర సంస్థల్లో ఒకటైన అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఏటీఏ) విద్యార్థులను హెచ్చరించింది. ఇదిలావుండగా, అమెరికాలో బతుకు అంత శ్రేయస్కరం కాదన్న వాదనలు మరింతగా బలపడుతున్నాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## రాజ్యసభ సభ్యురాలిగా
# ప్రమాణస్వీకారం చేసిన సుధామూర్తి

**ఉమెన్స్ డే నాడు సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేసిన రాష్ట్రపతి**



న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అర్ధాంగి, ప్రముఖ వితరణశీలి, రచయిత సుధామూర్తి (73) గురువారం రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెను ఇటీవల ఉమెన్స్ డే (మార్చి 8) సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు నామినేట్ చేయడం తెలిసిందే. ఇవాళ తన భర్త నారాయణమూర్తి సమక్షంలో సుధామూర్తి ప్రమాణం చేశారు. పార్లమెంటు హౌస్ లోని రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ చాంబర్ లో ఈ కార్యక్రమం జరిగింది. సుధామూరి ప్రమాణస్వీకారం సందర్భంగా రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పియూష్ గోయల్ కూడా అక్కడే ఉన్నారు. ఇంజినీర్ గా ప్రస్థానం ప్రారంభించి, ఇన్ఫోసిస్ చైర్ పర్సన్ గానూ వ్యవహరించిన సుధామూర్తి, రచయితగా కన్నడ, ఆంగ్ల భాషల్లో అనేక పుస్తకాలు రచించారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థ టెల్కోలో ఇంజినీర్ గా పనిచేసిన సుధామూర్తి... తన భర్త నారాయణమూర్తి ఇన్ఫోసిస్ ప్రారంభించే సమయంలో ఆమె రూ.10 వేలు సాయంగా అందించారు. ఇప్పుడదే ఇన్ఫోసిస్ కంపెనీ విలువ 80 బిలియన్ డాలర్లకు పైమాటే.

## కొత్త ఎన్నికల కమిషనర్లుగా
# సుఖ్బీర్ సంధూ, జ్ఞానేశ్ కుమార్




దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం లో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరీ పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడించారు. నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధిర్తో పాటు కేంద్రహోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు.

ఈ భేటీ అనంతరం అధీర్ మీడియాతో మాట్లాడుతూ.. కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను.

కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సీజేఐ సభ్యులుగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి.

ఇదిలా ఉండగా.. కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ)ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని మినహాయించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం (మార్చి 15) విచారణ జరపనుంది.

# 18 ఓటీటీలపై కేంద్రం కొరడా

- అభ్యంతరకర కంటెంట్‌ల ప్రసారమే కారణం
- వాటితోపాటు పలు వెబ్‌సైట్లు, యాప్‌లపై సైతం నిషేధం




డిల్లీ: అశ్లీల కంటెంట్ను ప్రసారం చేస్తున్న ఆన్లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఓటీటీ ప్లాట్ఫామ్లు, 19 వెబ్సైట్లు, 10 యాప్లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్లో ఏడు గూగుల్ ప్లేస్టోర్లోవి కాగా, మూడు యాపిల్ యాప్స్టోర్లోనివిగా గుర్తించారు.సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్బుక్లో 12, ఇన్స్టాగ్రామ్లో 17, ఎక్స్లో 16, యూట్యూబ్లో 12 ఉన్నట్లు తెలిపింది. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఓటీటీ వేదికలు అసభ్యకర కంటెంట్ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఓటీటీలకు కోటికిపైగా డౌన్లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్లింక్లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఓటీటీ ప్లాట్ఫామ్కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్లో ఓటీటీ పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్సిరీస్లకు ఓటీటీ అవార్డులను ప్రవేశపెట్టామన్నారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటలో పేర్కొన్నారు.

# భారత్-చైనా సాయుధ ఘర్షణకు చాన్స్

## అమెరికా ఇంటెలిజెన్స్ హెచ్చరికలు



న్యూఢిల్లీ... భారత్-చైనా మధ్య సాయుధ ఘర్షణ జరిగే అవకాశాలున్నాయని అమెరికా నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈమేరకు అమెరికాకు చెందిన డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (డీఎన్ఐ) ముప్పు అంచనాల వార్షిక నివేదికను ఇటీవల విడుదల చేసింది. ఇప్పటికే ఇరు దేశాలు భారీ సంఖ్యలో దళాలను సరిహద్దులకు తరలించాయని పేర్కొంది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందికరంగానే ఉంటాయి. సరిహద్దు వివాదం దీనికి ప్రధాన కారణంగా నిలుస్తుంది. 2020 తర్వాత సరిహద్దుల వద్ద చెప్పుకోదగ్గ ఘర్షణలు చోటు చేసుకోలేదు. కానీ, దళాలను మాత్రం భారీగా మోహరించారు. ఇలాంటి సమయంలో చోటుచేసుకొనే అపోహలు, తప్పుడు అంచనాలతో సాయుధ ఘర్షణ ముప్పు పొంచిఉంది అని డీఎన్ఐ తన నివేదికలో వెల్లడించింది.

డ్రాగన్ సైబర్ ఆపరేషన్లకు కూడా పదునుపెడుతుందని అంచనా వేసింది. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకొనే అవకాశాలున్నాయని హెచ్చరించింది. 2020 ఘర్షణ తర్వాత నుంచి భారత్-చైనా సరిహద్దుల్లో ఇన్ఫ్రా ప్రాజెక్టులను చాలా దూకుడుగా చేపడుతున్నాయని అమెరికా నివేదికలో పేర్కొన్నారు. ఇరువైపులా ఎల్ఏసీ వెంట 50,000 మందిని మోహరించినట్లు వెల్లడించారు.

ఇస్లామాబాద్ వైపు నుంచి ఏమాత్రం బలమైన కవ్వింపు చర్యలు చోటుచేసుకొన్నా.. భారత్-పాక్ మధ్య సాయుధ ఘర్షణ మొదలయ్యే అవకాశాలున్నట్లు డీఎన్ఐ రిపోర్టు వెల్లడించింది. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు 2021 తర్వాత నుంచి కొంత తగ్గాయి. ఈ సమయంలో భారత్ దేశీయ అంశాలపై దృష్టిసారించగా.. పాక్ అంతర్గతంగా మిలిటెంట్ దాడుల కారణంగా ఆందోళన చెందుతోంది. ఈ సమయాన్ని ఏ వర్గం ద్వైపాక్షిక సంబంధాలను బలపర్చుకోవడానికి వినియోగించుకోలేదు. భారత వ్యతిరేక సాయుధ గ్రూపులను బలపర్చిన సుదీర్ఘ చరిత్ర పాక్కు ఉంది. ఆ సమయంలో భారత ప్రభుత్వం ఇస్లామాబాద్ కవ్వింపులు సాయుధ ఘర్షణకు దారి తీయవచ్చు అని పేర్కొంది.

ఇప్పటికే జబూటీ, కంబోడియాలో సైనిక స్థావరాలను నిర్మించిన చైనా.. మరిన్ని దేశాల్లో వీటిని ఏర్పాటుచేయడంపై దృష్టిపెట్టవచ్చని అమెరికా అభిప్రాయపడింది. ముఖ్యంగా మయన్మార్, క్యూబా, పాకిస్థాన్, సీషెల్స్, శ్రీలంక, తజికిస్థాన్, టాంజానియా, యూఏఈ వంటి దేశాలు బీజింగ్ దృష్టిలో ఉన్నాయని వెల్లడించింది.

# 2029కి జమిలి

## రాష్ట్రపతికి నివేదిక అందజేసిన కోవింద్ కమిటీ



న్యూఢిల్లీ: ఒక దేశం -ఒకే ఎన్నిక (జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్య సాధ్యాల)పై భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తి అయింది. ఈ కమిటీ తుది నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు కోవింద్ అందజేశారు. 2029లో దేశంలో జమిలి ఎన్నికలు సాధ్యమేనంటూ కోవింద్ కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. దేశంలో ఒకేసారి ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలున్నాయని కమిటీ పేర్కొంది. ఒకేసారి ఎన్నికల కోసం కోవింద్ కమిటీ నిర్దిష్ట సిఫార్సులు చేసింది. లోక్ సభ, అసెంబ్లీ ల ఎన్నికలు ఒకసారి, మిగిలిన స్థానిక సంస్థల ఎన్నికలను మరోసారి నిర్వహిస్తే సముచితంగా ఉంటుందని కోవింద్ కమిటీ పేర్కొంది. కాగా పలు కీలక సిఫార్సులతో ఒకే దేశం.. ఒకే ఎన్నికపై ఇవాళ రామ్ నాథ్ కోవింద్ కమిటి నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. విస్తృత సంప్రదింపులు, సమావేశాలు, అభిప్రాయ సేకరణ అనంతరం ఎనిమిది భాగాలుగా 18 వేల పేజీలతో నివేదికను కోవింద్ కమిటీ రూపొందించింది.



## 10వ తరగతి విద్యార్థులకు
# సర్కార్ శుభవార్త

- నిమిషం నిబంధన ఎత్తివేత.. 5 నిమిషాల గ్రేస్ టైం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. కొంత కాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజర య్యేందుకు 5 నిమిషాల గ్రేస్ టైం ఇచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కాస్త టెన్షన్ లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.


10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రకటించిన గ్రేస్టైమ్ కారణంగా విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. కాగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి.

## గీతాంజలి ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి



విజయవాడ, మేజర్ న్యూస్: తెనాలి పట్టణానికి చెందిన విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యురాలు గొల్తి.గీతాంజలి తన సొంతింటి కల నెర వేరిందని ఆనందం పంచుకుంటే తెలుగుదేశం జనసేన సోషల్ మీడియా రాక్షసుల వేధింపులకు బలైపోయింది. దానికి కారణం అయిన వారిని త్వరగా శిక్షించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ కోరారు. విశ్వబ్రాహ్మణ జాతి ఆడబిడ్డను బలి తీసుకున్న తెలుగుదేశం జనసేన పార్టీలకు రానున్న ఎన్నికల్లో యావత్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులందరూ తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు. ఒక పేద వారి ఆనందాన్ని చూసి ఓర్వలేని వారు చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ అన్నారు. వేధింపులకు చనిపోయిన గీతాంజలి కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచి తక్షణమే స్పందించి 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి యావత్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జాతి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామనీ అన్నారు.భవిష్యత్తులో ఏ ఒక్కరికి కూడా ఇటువంటి పరిస్థితి రాకుండా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ఐడీలతో రాజకీయ వేధింపులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతున్నాము. గీతాంజలి ఇద్దరు ఆడబిడ్డలకు రాష్ట్ర విశ్వబ్రాహ్మణులు ,బీసీలు అందరం తోడుగా ఉంటామని ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేస్తున్నామని అన్నారు.

# కేజ్రీవాల్ వ్యాఖ్యలకు అమిత్ షా కౌంటర్



న్యూఢిల్లీః కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీఏఏ చట్టంపై ప్రతిపక్షాల వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. సీఏఏ కారణంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల పాకిస్తాన్, ఆఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు భారతదేశానికి వస్తారని, దీంతో దొంగతనం, దోపిడీలు, అత్యాచారాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. దీనిపై అమిత్ షా స్పందించారు. ఢిల్లీ సీఎం అవినీతి కేసులు క్రమంగా బట్టబయలు కావడం వల్లే ఆయన సహనం కోల్పోయారని అన్నారు.

వీరంతా భారత్()కు ఎప్పుడో వచ్చారని, దేశంలో నివసిస్తున్నారని, వారికి హక్కులు లేవని కేజ్రీవాల్కు బహుశా తెలియదని షా అన్నారు. వారికి ఆ హక్కు కల్పించాలని చెప్పారు. అటువంటి పరిస్థితిలో 2014 వరకు భారతదేశానికి వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు పౌరసత్వం ఇవ్వాలని అన్నారు. కేజ్రీవాల్()కు అంత ఆందోళన ఉంటే బంగ్లాదేశ్ చొరబాటుదారుల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. రోహింగ్యాలు, ముస్లింలను ఎందుకు వ్యతిరేకించడం లేదన్నారు. మీరు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ మిగతా వారిపై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.

# రైల్వే జోన్‌పై కదలిక



- స్థలం కేటాయిస్తే విశాఖలో మంజూరు చేస్తామంటూ సంకేతాలు

అమరావతి: విభజన హామీల్లో భాగంగా విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాల్సిన ఉన్న సంగతి తెలిసిందే. అనువైన స్థలాన్ని కేటాయిస్తే వెంటనే జోన్ ఏర్పాటు చేస్తామని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ విజయనగరం వైసీపీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కు తెలిపారు. ఈ విషయాన్ని ఎంపీ బెల్లాన స్వయంగా వెల్లడించారు. విశాఖపట్నం-భువనేశ్వర్ వందేభారత్ రైలు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీ ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ఆలస్యమవుతోంది. వాస్తవానికి స్థల సేకరణ పూర్తికావడంతోపాటు నిధులు కూడా సిద్ధంగానే ఉన్నాయి. ఈ విషయాన్ని రైల్వేశాఖ మంత్రి స్వయంగా రాజ్యసభలోనే వెల్లడించారు. అయితే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం ఏపీ పునర్విభజన చట్టంలో భాగంగా ఏర్పాటు చేయాల్సిన జోన్ పనులను కేంద్రం కావాలనే ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందంటున్నారు.


జోన్ ఏర్పాటుకు ఏపీ ఇస్తామంటున్న భూములను కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం లేదంటున్నారు. మూడున్నర సంవత్సరాలుగా జోన్ కు సంబంధించిన డీపీఆర్ పెండింగ్ లోనే ఉంది. ప్రస్తుతం ఎన్నికల సమయం కావడం, తెలుగుదేశం-జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడిన భారతీయ జనతాపార్టీ అందుకనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇన్ని సంవత్సరాలుగా ఏపీపై నిర్లక్ష్యం వహించి ఎటువంటి విభజన హామీలు నెరవేర్చకుండా ఎన్నికల సమయంలో ప్రజలముంగిటకు వెళ్లకూడదని, అందుకనుగుణంగా కొన్ని వరాలు ప్రకటిస్తే ప్రజల్లో ఆగ్రహం చల్లారుతుందని ఏపీ బీజేపీ నాయకులు కేంద్ర కమిటీకి నివేదిక ఇచ్చారు. చిలకలూరిపేటలో జరిగే సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూటమి సభలో పాల్గొననున్నారు. అందులో భాగంగా వేదికపై నుంచి ఏపీకి ప్రకటించే వరాల్లో రైల్వేజోన్ కూడా ఒకటి ఉంటుందంటున్నారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్ పేరుతో ఈ జోన్ ఏర్పాటు కావల్సి ఉంది. భూములకు సంబంధించిన వివాదాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్చించుకొని పరిష్కరిస్తే వెంటనే జోన్ పనులు ప్రారంభమవుతాయని, ఎన్నికల సమయంలోగా పనులు ప్రారంభించాలని విశాఖ రైల్వేజోన్ సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత జనగణన
### మోడీ సర్కారు ప్రణాళిక సిద్ధం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం చాలా కాలంగా వాయిదాలు పడుతూ వస్తున్న అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆ అంశమే జనగణన. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలు చేపట్టనున్నట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ బ్లూమ్బర్గ్ మీడియా కథనం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం లోక్సభ ఎన్నికల తర్వాత కొత్త జనాభా గణనను పరిశీలిస్తోందని, దాని ఆర్థిక డేటా నాణ్యతను మెరుగుపరిచే మార్గాలను చర్చిస్తున్నట్లు బ్లూమ్బెర్గ్ వర్గాలు తెలిపాయి. జనగణన కోసం దాదాపు 3 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిసింది. ఈ సర్వే దాదాపు 12 నెలలపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. కాగా, దేశంలో చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరిది 2021లో జరగాల్సి ఉంది. అయితే, కరోనావైరస్ (గ్రా-19) మహమ్మారి, ఇతర కారణాలతో ఇది వాయిదా పడుతూ వచ్చింది. దేశంలో 1881లో తొలి జనగణనను నిర్వహించారు. అప్పట్నుంచి ప్రతీ దశాబ్దం ప్రారంభంలో ఇది కొనసాగుతూ వచ్చింది. జనగణన చట్టం ప్రకారం చేపట్టే ఈ ప్రక్రియ వల్ల పదేళ్లలో దేశ జనాభా ఎంతమేర పెరిగిందో తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఇదే ఆధారంగా నిలుస్తుంది. కాగా, గత నెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్యాలయం చర్చించిన దాని ఆర్థిక డేటా నాణ్యతను మెరుగుపరచడానికి గణాంకాల మంత్రిత్వ శాఖ కొన్ని ప్రతిపాదనలు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఈ ప్రతిపాదనలలో చివరిసారిగా 2014లో విడుదలైన వ్యాపారాల సర్వేను పునరుద్ధరించడం, గృహ వినియోగ సర్వేను వార్షిక ప్రాతిపదికన ప్రచురించడం కూడా ఉన్నాయి అని ఆ వర్గాలు తెలిపాయి. ఇది కీలక సూచికల కోసం ఏకరీతి బేస్ ఇయర్ను ప్రవేశపెట్టాలని, ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి వస్తువుల బాస్కెట్ను నవీకరించాలని కూడా యోచిస్తోంది అని పేర్కొన్నాయి.

## రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్ల సంఘం
# డైరీని ఆవిష్కరించిన మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సరానికి సంబంధించిన డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మార్గం. రవీందర్,ఉపాధ్యక్షులు కొండయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ నెట్‌వర్క్ మరింతగా విస్తరణ

- త్వరలో పార్శిళ్లు ఇంటి వద్దనే పికప్, డెలివరీ
- టీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో లాజిస్టిక్స్ విభాగ నెట్వర్క్ను మరింతగా విస్తరిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ తెలిపారు. వినియోగదారులకు వేగవంతమైన సేవలందించేందుకు త్వరలోనే పార్శిళ్లను ఇంటి వద్దనే పికప్, డెలివరీ చేస్తామని ఆయన చెప్పారు. హైదరాబాద్ దిల్సుఖ్నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్ను వీసీ సజ్జనర్ ప్రారంభించారు. కొత్త కౌంటర్ లో ఒక పార్శిల్ ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారుడు శివ కుమార్కు ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగ కొత్త లోగో, బ్రోచర్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు. పార్శిళ్ల హోం పికప్, డెలివరీ కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం తెలంగాణలో అతివేగంగా పార్శిళ్లను డెలివరీ చేసే వ్యవస్థ అని అన్నారు. ప్రతి రోజు సగటున 15 వేల పార్శిళ్లను బట్వాడా చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల పార్శిళ్లను టీఎస్ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేశామని పేర్కొన్నారు. ఆ పార్శిళ్ల రవాణా వల్ల టీఎస్ఆర్టీసీకి సుమారు రూ.120 కోట్ల రెవెన్యూ వచ్చిందని వెల్లడించారు. సంస్థకు టికెట్ ఆదాయం 97 శాతం వస్తుండగా.. టికెటేతర ఆదాయం 3 శాతమే వస్తోంది. ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించిన సంస్థ.. ప్రైవేట్ మార్కెట్కు ధీటుగా లాజిస్టిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తోంది. అందులోభాగంగానే దిల్సుఖ్నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో మోడల్ కౌంటర్ను ప్రారంభించాం. త్వరలోనే ఇలాంటి కౌంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. లాజిస్టిక్స్ విభాగ విస్తరణతో పాటు పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, జీవా వాటర్ బాటిల్‌ను అందుబాటులోకి తీసుకురావడం, బస్ స్టేషన్‌లలో స్టాళ్లలను యాజమాన్యం నిర్మిస్తోంది. అని అన్నారు. ప్రస్తుతం దిల్సుఖ్నగర్ ప్రాంతంలో పార్శిళ్ల హోం పికప్, డెలివరీ సదుపాయాన్ని కల్పిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, హైదరాబాద్ ఆర్ఎం వర్రప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (లాజిస్టిక్స్) సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎంలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు




**ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఆర్ఎస్ఏ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్**

గుంటూరు జిల్లా, సూర్య బ్యూరో: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం ఆధునిక పర్యావరణ సమతుల్యత అంశంపై మూడు రోజుల పాటు సాగే అంతర్జాతీయ నిపుణుల సదస్సు ప్రారంభమైంది. హైదరాబాద్లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు వివిధ ప్రాంతాల నుంచి ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో వందలాది మంది విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పర్యవేక్షణలో కొనసాగిన సదస్సులో సెంటర్ ఫర్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ వేస్ట్ టెక్నాలజీ (యూఎస్ఏ) ప్రొఫెసర్ ప్రకాశం టాటా కీలక ఉపన్యాసాన్ని అందించారు. ఈ సందర్భంగా వక్తలు పర్యావరణ సమతుల్యత, పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కొనసాగాల్సిన పరిశోధనలపై ప్రసంగించారు. యూనివర్సిటీ విద్యార్థులు పర్యావరణ రంగంపై తయారు చేసిన 165 పరిశోధనా రంగ ప్రచురణల్లో 106 ఆర్టికల్స్ క్యూ ఒన్ జర్నల్స్లో ప్రచురితం కావడం విశేషమని యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం హెచ్వోడీ డాక్టర్ రంగభాష్యం పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన అబ్స్ట్రాక్ట్ బుక్లెట్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సలహాదారు ప్రొఫెసర్ వీఎస్ రావు, కో ఆర్డినేటర్లు డాక్టర్ పంకజ్ పాఠక్, డాక్టర్ శోభశ్రీ కోదండరామన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయాలకు
# ప్రాధాన్యత ఇచ్చాం



- ఎన్నికలకుసై అంటున్న ఏపీ ప్రధాన ప్రతిపక్షం
- 34 మందితో రెండో జాబితా విడుదల చేసిన టీడీపీ
- టీడీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన చంద్రబాబు

అమరావతి బ్యూరో/ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ నేడు 34 మంది అభ్యర్థులతో రెండో జాబితా విడుదల చేసింది. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. టీడీపీ అభ్యర్థుల రెండో జాబితాను సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజల ముందు ఉంచడం జరిగింది. ఇప్పుడు మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీ ముందుకు తీసుకువచ్చాం. అభ్యర్థుల ఎంపికలో ఎప్పటిలాగే, ఈ జాబితాలో కూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చాం అని వెల్లడించారు. టీడీపీ అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. రాజమండ్రి రూరల్ ను సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దక్కించుకోగా, గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పోటీ చేసిన గాజువాకలో ఈసారి టీడీపీ అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు టికెట్ దక్కించుకున్నారు. దెందులూరు నుంచి మరోసారి చింతమనేని ప్రభాకర్ కే అవకాశం ఇచ్చారు. గురజాల నుంచి యరపతినేని శ్రీనివాసరావు బరిలో దిగుతుండగా, వైసీపీ నుంచి టీడీపీ వైపునకు మరలిన ఆనం రామనారాయణరెడ్డిని ఆత్మకూరు అభ్యర్థిగా ప్రకటించారు. ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అర్ధాంగి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కోవూరు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారు. ఇక, ప్రకాశం జిల్లాలో గత కొంతకాలంగా కాంగ్రెస్ కు, ఆ తర్వాత వైసీపీకి కంచుకోటగా మారిన కందుకూరు నియోజకవర్గం నుంచి ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల అరంగేట్రం చేస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి (బాబు) టికెట్ దక్కించుకున్నారు. అంతేకాదు, వైసీపీపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు అదే స్థానం నుంచి టీడీపీ టికెట్ కేటాయించింది. రెండో జాబితాలో 34 మంది పేర్లను ప్రకటించగా, అందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలు. అందులో పదో తరగతి, అంతకంటే తక్కువ చదివినవాళ్లు ఐదుగురు ఉన్నారు. ఒకరు పీహెచ్ డీ, 11 మంది పీజీ, 9 మంది గ్రాడ్యుయేషన్, 8 మంది ఇంటర్ చదివిన వారు ఉన్నారు. ఇక, వయసు చూస్తే... 61 నుంచి 75 ఏళ్ల మధ్య వయసున్న వారు ముగ్గురు ఉండగా... అత్యధికంగా 46 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న వారు 19 మంది ఉన్నారు. తొలి జాబితాలో టీడీపీ 94 మంది పేర్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. రెండో జాబితాతో కూడా కలిపి ఇప్పటివరకు 128 మందిని ప్రకటించినట్టయింది. పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాలు... బీజేపీకి 10 అసెంబ్లీ స్థానాలు 6 ఎంపీ స్థానాలు కేటాయించారు.

## ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్గా
# బసవ అశోక్ నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ముఖ్యమంత్రి జగన్, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపిన బసవ అశోక్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా కాకినాడకు చెందిన బసవ అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లా వైయస్సార్సీపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న బసవ అశోక్ సేవలను గుర్తించి ఏపీఐఐసీ డైరెక్టర్ గా కీలకమైన పదవిలో నియమించింది. తనను డైరెక్టర్ గా నియమించడం పట్ల ఈ సందర్భంగా అశోక్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు, కాకినాడ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్ గా నియామకం తన బాధ్యతను మరింతగా పెంచిందని పేర్కొన్నారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయనని, ఏపీఐఐసీ డైరెక్టర్ గా సంస్థ పురోగతి కి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# సర్కార్ పరిశీలనలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు

- ఫలిస్తున్న కమ్మ గ్లోబల్ ఫౌండేషన్ ప్రయత్నాలు
- ఇప్పటికే కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ గోపాలం విద్యాసాగర్ బృందం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది .ఇప్పటికే తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక చేసిన ప్రయత్నాలు మారిన తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఫలించినట్లుగా కనిపిస్తోంది. దీనికి సంబంధించి చక చకా ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. ఇదిలా ఉండగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం తమను బాధించిందని తొలుత తెలంగాణ కమ్మ రాజకీయ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ గోపాలం విద్యాసాగర్ తెలిపారు .ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మాట్లాడుతూ కమ్మ కులంలోనూ ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని గుర్తు చేశారు .గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కాంగ్రెస్కు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేశారని కూడా ఆయన తెలియజేశారు. తక్షణమే ప్రాధాన్యత ప్రాతిపదికన కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు .రాష్ట్రంలో 35 అసెంబ్లీ నియోజకవర్గాలలో కమ్మ సామాజికగా వర్గానికి చెందినవారు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ తమను ఇప్పుడు పట్టించుకోవడం లేదని డాక్టర్ గోపాలం విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు.

తమవర్గానికి చెందిన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కమ్మ కార్పొరేషన్ ప్రస్తావన తీసుకు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాజీ కేంద్రమంత్రి మరియు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరారు. 1000 కోట్ల రూపాయలతో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 17 లోక్సభ స్థానాల్లో రెండు లోక్సభ స్థానాల్లో కమ్మ సా మాజిక వర్గానికి ఇవ్వాలని కోరారు. ఖమ్మం లోక్సభ సీటును పార్టీలో 30 సంవత్సరాలుగా పని చేస్తున్న జెట్టి కుసుమకుమార్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కు అధ్యక్షుడిగా ఉన్న జెట్టి కుసుమ కుమార్ కి ఖమ్మం సీటు ఇస్తే గెలిపించుకుంటామని అన్నా రు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్మవారిని ఒక వేదికపైకి తీసుకొచ్చే విధంగా కమ్మ గ్లోబల్ ఫెడరే షన్ ఏర్పడిందని వివరించారు. జూలై 20 మరియు 21వ తేదీ న హైదరాబాదులో కేజీఎఫ్ సదస్సు జరుగుతుందని ఆయన తెలియజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమ్మ సామాజిక వర్గానికి ఏం చేస్తున్నారో చెప్పాలని, ఇదే విషయాన్ని కమ్మ వర్గం ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కోశాధికారి అన్నే సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ రాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

# అణచాలని చూస్తే తొక్కేస్తాం

## రాజకీయాల్లోకి వచ్చింది మార్పు కోసం

- ఇంకెవడూ బతకకూడదు... మా గుంపే బతకాలంటే కుదరదు
- జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ పవన్ ప్రసంగం



అమరావతి బ్యూరో/ప్రతినిధి: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయంలో శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. మూడు పార్టీల కూటమి ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడం ఖాయమని నిరంకుశ పాలనకు తెరదించడమే తమ లక్ష్యమని అన్నారు. పోరాట క్రమంలో తమను తొక్కాలని చూస్తే అందుకు ప్రతిగా తొక్కేస్తామని హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది అధికారం కోసం కాదని, మార్పు కోసం అని స్పష్టం చేశారు. ఒక ఆశయం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, అయితే ఓడిపోయాక శూన్యంగా అనిపించిందని అన్నారు. గతంలో తాను కామన్ మేన్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థాపించానని, సామాన్యుడికి అండగా నిలవాలన్నదే అప్పుడూ, ఇప్పుడూ తన అజెండా అని పవన్ కల్యాణ్ వివరించారు. నాడు కామన్ మేన్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థాపనలో అండగా నిలిచిన వ్యక్తులే ఇవాళ జనసేనకు మూలస్తంభాలయ్యారని వెల్లడించారు. జనసేన పార్టీని 150 మందితో ప్రారంభించామని, నేడు 6.50 లక్షల మంది క్రియాశీలక సభ్యుల స్థాయికి పార్టీ ఎదిగిందని తెలిపారు. విధానపరంగానే విభేదిస్తాను తప్ప... వైసీపీ పై కానీ, జగన్ పై కానీ తనకు వ్యక్తిగత ద్వేషమేమీ లేదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. మేం తప్ప ఇంకెవడూ బతకకూడదు... మా గుంపే ఎదగాలి అంటే కుదరదు అని స్పష్టం చేశారు. మీరు మమ్మల్ని తొక్కేస్తామంటే మేమూ మిమ్మల్ని తొక్కేస్తాం అని హెచ్చరించారు. నేను ప్రపంచమంతటికీ తెలిసిన పాపులర్ నటుడ్నే కావొచ్చు... కానీ నేను రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆ పాపులారిటీ అధికారంలోకి బదిలీ కాదు... అందుకే నేను పాతికేళ్లు పనిచేయాలన్న లక్ష్యంతో వచ్చాను. అయితే అభిమానులు మాట పడరు. నేను మోదీ గారికి నమస్కారం చేస్తే... నువ్వు ఆయనకెందుకు నమస్కారం చేశావంటారు. మోదీ మహానాయకుడు. ఒక్కోసారి అభిమానం మనల్ని ఎదగనివ్వదు. వైసీపీ నేతలు నిన్ను తిడుతున్నారు... ఎందుకు వచ్చావు రాజకీయాల్లోకి అంటారు. నేను మీ కోసం రాజకీయాల్లోకి రాలేదు... ఏడుస్తున్న సుగాలి ప్రీతి తల్లికోసం వచ్చాను. నా నేల ఇది, నా దేశం ఇది, నా సమాజం ఇది. మా ఇంట్లో వాళ్లు ఎందుకు పాలిటిక్స్? అన్నారు. నేనేమీ చేయకపోయినా దాడులు చేస్తుంటే ఏం చేయాలి? అని వారిని ప్రశ్నించాను. ఓ దశలో సినిమాలు చేసుకుందాం అనుకున్నాను. కానీ, పనిగట్టుకుని మరీ అత్తారింటికి దారేది సినిమాను ఇంటర్నెట్లో రిలీజ్ చేశారు. అప్పుడే మా వాళ్లకు చెప్పాను... నన్ను ప్రశాంతంగా బతకనివ్వరు అని. నా ఎదుగుదలే నాకు శాపమైపోయింది, మీ గుండెల్లో ఉన్న అభిమానమే నాకు శాపమైపోయింది. 2014 నుంచి అంచెలంచెలుగా రాజకీయంగా ఎదుగుతున్నాం. జనసేన ఇప్పుడు గుర్తింపు ఉన్న పార్టీగా ఎదిగింది.

18 లక్షల పై చిలుకు ఓట్లు వచ్చాయి మనకు. మనకు 10 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉండుంటే జనసేన స్థాయి మరోలా ఉండేది. కానీ ఆ రోజున నా వ్యూహాలు ఎవరూ అమలు చేయనివ్వలేదు. నేను వెళితే లక్షలాది మంది జనం వస్తారు కానీ ఆ లక్షలాది మంది ప్రజలు లక్షలాది ఓటర్లు కారు. వారందరూ ఓట్లు వేస్తే పరిస్థితి వేరేగా ఉండేది. ఓ వ్యక్తిగా నేను ఏంటి? ఓ రాజకీయ నాయకుడిగా నేను ఏంటి? అనేది నాపై నాకు చాలా అవగాహన ఉంది. నా వ్యూహం నాకుంది... నన్ను స్వేచ్ఛగా వదిలేయండి అని ఎందుకు చెబుతానంటే... నేనేంటో నాకు తెలుసు... నాలో నాకు అరమరికలు ఉండవు... నన్ను నేను బ్లాక్ అండ్ వైట్ లో చూస్తాను. కానీ నన్ను మరో స్థాయిలో చూడాలనుకునే వారు నేను ఎవరి దగ్గరా తగ్గడాన్ని భరించలేరు. కానీ తగ్గడం చాలా అవసరం. పరిస్థితులు అనుకూలించనప్పుడు తగ్గి ఉండడంలో తప్పులేదు. 2019లో 30 స్థానాల్లో పోటీ చేద్దామనుకున్నాను. కానీ అందరూ ఒత్తిడి చేయడంతో నిస్సహాయ పరిస్థితుల్లో రాష్ట్రమంతా పోటీ చేయాల్సి వచ్చింది. దారుణం ఏంటంటే... ఆ సమయంలో నేను ఓడిపోతున్నానన్న సంగతి కూడా నాకు తెలుసు. ఒకసారి యుద్ధంలోకి దిగాక ఓటమి, గెలుపు గురించి ఆలోచించకుండా యుద్ధమే చేయాలి. గాజువాకలో ఎలాగూ ఓడిపోతానని తెలుసు... ప్రచారం ముగించగానే అర్థమైంది భీమవరంలో కూడా ఓడిపోతున్నానని. రెండు చోట్ల ఓడిపోయినవాడికి దేశం మీద, సమాజం మీద ఇంత పిచ్చి మంచిదా? అనిపించింది. కానీ నాకు భగవంతుడు ఒకటే చెప్పాడు... అది నీ బాధ్యత కాబట్టి నిర్వర్తించు అన్నాడు. కర్మయోగిలా పనిచేసుకుంటూ వెళ్లు... ఫలితం కోసం చూడకు అనే సూత్రాన్ని పాటిస్తాను. ఓ దశలో పార్టీ ఎలా నడపాలో నాకు తెలియలేదు. డబ్బులు ఎక్కడ్నించి వస్తాయి అనుకున్నాను. అలాంటి సమయంలో నా వెన్నంటే ఉన్న మిత్రుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను సమాజం కోసం ఆలోచిస్తే నాకోసం ఆలోచించేవాడు ఒకడుండాలి కదా. నాకోసం వకీల్ సాబ్, తదితర సినిమాల్లో త్రివిక్రమ్ పాలుపంచుకున్నారు అంటూ పవన్ కల్యాణ్ వివరించారు.

పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతారనే సస్పెన్స్కు తెరపడింది. పిఠాపురం నుంచి పోటీ చేయబోతున్నట్టు ఆయన గురువారం స్వయంగా ప్రకటించారు. ప్రస్తుతం ఎంపీగా పోటీ చేసే ఆలోచన లేదని, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉందని ఆయన స్పష్టతనిచ్చారు. ఈ మేరకు జనసేన సోషల్ మీడియా సమావేశంలో పవన్ అధికారికంగా ప్రకటించారు.


# మంత్రిని కలిసిన మల్లన్న సాగర్ బాధిత కుటుంబాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులు గురువారం సచివాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ని కలిశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రభుత్వం స్పందించి, హామీలు అమలయ్యేలా చర్యలు చేపట్టి ఆదుకోవాలని వారంతా మంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను ఓపికతో విన్న మంత్రి సిద్దిపేట కలెక్టర్ తో మాట్లాడి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

# రాసి పెట్టుకోండి

**చేవెళ్లలో బీజేపీ గెలుపుపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకంతోనే చేవెళ్ల లోక్సభ నియోజకవర్గంలో బీజేపీ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్లలో తమ ఫస్ట్ రౌండ్ ప్రచారం అయిపోయిందని తెలిపారు. చేవెళ్లలో సర్వే చేయించామని.. గెలిచేది బీజేపీయేనని స్పష్టమైందన్నారు. చేవెళ్ల సీటు మోడీదేనని.. ఇది రాసి పెట్టుకోవచ్చని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీపై ప్రత్యర్థులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రచారం చేశారని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులో తాము చర్యలు తీసుకోకపోవడంతో అలా అనుకున్నారన్నారు. లిక్కర్ కేసులో రాష్ట్రానికి చెందిన డబ్బులు ఉన్నాయని.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మారినా.. కాంగ్రెస్ సర్కారు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఇద్దరు ఎంపీపీలు, ఒక జడ్పీటీసీ, సర్పంచులు, అంతకంటే పైస్థాయిలో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురు నేతలు బీజేపీలోకి వచ్చే అవకాశం ఉందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

జితేందర్ రెడ్డికి టికెట్ దక్కకపోవడంపై స్పందిస్తూ.. ఆయన తనకు మంచి మిత్రుడని కొండా తెలిపారు. ఆయనకు టికెట్ రాకపోవడం బాధాకరమన్నారు. వ్యక్తిగతంగా డీకే అరుణ, జితేందర్ రెడ్డి ఇద్దరూ పెద్ద లీడర్లేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చోట్ల అభ్యర్థులు దొరకట్లేదని.. అందుకే టికెట్ రాని ఇతర పార్టీల నేతలవైపు చూస్తున్నారని విమర్శించారు. జితేందర్ రెడ్డి పార్టీ మారతారని తాను భావించడం లేదని అన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి బీజేపీలోకి వస్తారన్నా.. తనకు అభ్యంతరం లేదని తెలిపారు. నల్గొండ, ఖమ్మంలో కూడా బీజేపీ గెలిచేందుకు అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గంలోనే విజయం సాధిస్తామని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో 12కుపైగా ఎంపీ సీట్లు గెలిచినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. కేంద్రం తీసుకొచ్చిన సీఏఏపై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సీఏఏ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. కానీ, కొన్ని పార్టీలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ముస్లింలు పౌరసత్వం కోల్పోయే ప్రమాదం ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, దేశంలోని ఏ ముస్లింకు సీఏఏతో ఎలాంటి నష్టం లేదన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తారని ఎవరూ ఊహించలేదని..కానీ, మోడీ మోడీ చెబితే.. చేస్తారనడానికి ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సిద్ధాంతం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పారు. కొన్ని పార్టీలు అవసరాలకు అనుగుణంగా సిద్ధాంతాలు మార్చుకుంటాయని విమర్శించారు.

# ప్రజా క్షేత్రంలోనే ఉంటా

- ప్రజా ఆదరణ తనకే ఉంది
- ఏ పార్టీ అనేది త్వరలో ప్రకటిస్తా
- మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి ప్రజాక్షేత్రంలోనే ఉంటానని ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ప్రకటించారు. శివ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన కలవపూడి శివ 2009, 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి రెండుసార్లు గెలుపొందారు. వ్యక్తిగతంగా రాజకీయపరంగా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న కలవపూడి శివ నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ఎదిగారు. అయితే గతంలో సీనియర్ నాయకుల కంటే ప్రజల్లో పలుకుబడి సంపాదించుకున్న కలవపూడి శివ 2019 సార్వత్రిక ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ఖరారు చేసింది. అధిష్టానం సూచన తూచా తప్పకుండా భావించి పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. అయినప్పటికీ ఉండి నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కరోనా కష్టకాలంలో సైతం విశేష సేవలు అందించిన కలవపూడి శివ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం టికెట్ కేటాయిస్తారని ఆశించారు. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే పేరుతో రామరాజుకు టికెట్ కేటాయించడంతో కలవపూడి శివ ఆశ నిరాశ అయింది. టికెట్ కేటాయించే ముందు కనీసం కలవపూడి శివను సంప్రదించకపోవడంతో ఆయన అభిమానుల్లో నిరాశని స్పృహలు వెలివెత్తాయి. మరోవైపు తమ నేతకు టికెట్ కేటాయించకపోవడం ఏమిటని ఆయన వర్గం నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి కలవపూడి శివ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయనకు పూర్తిగా మద్దతు ఇచ్చారు. దీంతో ఆయన రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గ ప్రజల సూచన మేరకు ఎన్నికల బరిలో ఉంటానని ప్రకటించారు. తాను అయితే ఏ పార్టీ నుండి పోటీ చేస్తాను త్వరలో తెలియజేస్తానని వివరించారు.

# ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మకం

- దేశంలోనే వినూత్నమైన రీతిలో నిర్ణయం తీసుకున్నారని అభినందన
- అగ్రవర్ణ పేదలకు ఎంతగానో ఉపయోగకరమని పేర్కొన్న రవీందర్ రెడ్డి
- ఈబీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయించడం పట్ల ఈబీసీ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో అగ్రవర్ణ పేద మధ్యతరగతి యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన బుధవారం నాడు ఇక్కడ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు. అదేవిధంగా కార్పొరేషన్ తో పాటు ఈబీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయడం అన్ని రంగాలలో అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఉపయోగపడగలదని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిర్ణయించడం చారిత్రకమైన నిర్ణయమని వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి అభివర్ణించారు.

# ఆదివాసి కాంగ్రెస్ సమరసన్నద్ధం


- రేపటి నుంచి సన్నాహక సదస్సులు
- 16 నుంచి 25 దాకా నిర్వహణ
- మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ సదస్సుతో శ్రీకారం
- కరీంనగర్తో ముగింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఆదివాసి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పార్లమెంట్ ఎన్నికల కోసం 16 నుండి 25వ తేదీ వరకు సన్నాహక సదస్సులను నిర్వహిస్తున్నది. ఈనెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సదస్సు జరుగుతుంది. 16వ తేదీ సాయంత్రం మూడు గంటలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం సదస్సు జరుగుతుంది. 17వ తేదీ ఉదయం 10 గంటలకు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సన్నహక సదస్సు జరుగుతుంది. 17వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సదస్సు జరుగుతుంది. 18వ తేదీ ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సదస్సు జరుగుతుంది.

సాయంత్రం మూడు గంటలకు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సదస్సు జరుగుతుంది. మార్చి 19వ తేదీన ఉదయం 10 గంటలకు భువనగిరి పార్లమెంటు సన్నా హక సదస్సు మధ్యాహ్నం మూడు గంటలకు మల్కాజ్గిరి పార్లమెంటు సన్నాహక సదస్సు జరుగుతుంది. మార్చి 20వ తేదీన మెదక్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సదస్సు ఉదయం 10 గంటలకు జరు గుతుంది.

సాయంత్రం మూడు గంటలకు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సదస్సు జరుగుతుంది. మార్చి 21వ తేదీన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సన్నాహక సదస్సు ఉదయం 10 గంటలకు జరుగుతుంది. మార్చి 21 తేదీన సాయంత్రం మూడు గంటలకు ఆదిలాబాద్ నియోజకవర్గ పార్లమెంటు సన్నాహక సదస్సు జరుగుతుంది. మార్చి 22వ తేదీన పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ సదస్సు ఉదయం 10 గంటలకు, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సదస్సు సాయంత్రం మూడు గంటలకు జరుగుతుంది.




# అద్భుత వంటకం

# హలీం

## శరీరానికి కావాల్సిన ఎన్నో రకాల పోషకాలు

## తినరా మై మరచి అంటున్న హలీం ప్రియులు

**హైదరాబాద్ అనగనే ముందుగా గుర్తొచ్చేది హైదరబాద్ బిర్యానీ, ఇరానీ చామ్.. ఇక రంజాన్ మాసంలో అదే స్థాయిలో గుర్తుకువచ్చే అద్భుత వంటకం హలీం. ముస్లిం సోదరులు పరమ పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభం అవటంతో నగరంలో హలీం గుబాళింపులు వీస్తున్నాయి. దీంతో ఎక్కడ చూసినా హలీమ్ తయారీ కేంద్రాలు ప్రత్యేకంగా వెలిసి రుచికరంగా హలీం అందిస్తున్నాయి . శరీరానికి కావాల్సిన ఎన్నో రకాల పోషకాలు హలీంలో లభించడంతో దీనిని ఆరగించేందుకు యువత సైతం పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఖర్జూరం, ఎండు ద్రాక్ష, కిస్‌మిస్, జీడిపప్పు, బాదంపప్పు వంటి దినుసులతో రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్నిచ్చేలా ఉండటంతో హలీమ్ అందరి అభిమానాన్ని చూరగొంటుంది. మరీ ముఖ్యంగా డైటింగ్‌ల పేరుతో నోరుకట్టేసుకునే యువత సైతం హలీం రుచులను ఎంచక్కా ఆస్వాదిస్తున్నారు. మరి మీరు కూడా ఆస్వాదించండి. ఇతర ప్రాంతాలకు చెందిన వారయితే హైదరాబాద్ వచ్చినప్పుడు హలీంను మిస్సవకండి.**





### 1930ల నాటి సంగతిది

నిజాం రాజ్యంలో ఒక అధికారి సుల్తాన్ సైఫ్ నవాజ్ జంగ్. ఆయన పూర్వీకులు యెమన్ రాజకుటుంబీకులు. ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. అప్పుడప్పుడు తమ ప్రత్యేక వంటలతో అతిథులను అలరించడం ఆయనకు అలవాటు. వారింట విందుకు ఆహ్వానం లభిస్తే జన్మ ధన్యమైనట్లే భావించేవారు స్థానికులు. అక్కడ వడ్డించిన ఓ ప్రత్యేక వంటకాన్ని మాత్రం పదికాలాల పాటు గుర్తుపెట్టుకునేవారు. అడిగినవారికీ అడగనివారికీ వర్ణించి చెప్పేవారు. ఆ వర్ణన విని అదేమిటో తేల్చుకోలేక ఆ నవాబు గారింట ఆతిథ్యం పొందడానికి తమకెప్పుడు అవకాశం వస్తుందా అని ఎదురుచూసేవారట చాలామంది.

### ఎదురు చూపులు అక్కర్లేదు

అప్పుడే కాదు ఇప్పటికీ ఎప్పటికీ నోరూరించే ఆ వంటకమే హలీమ్. ఆన్‌లైన్లో ఆర్డరిస్తే నిమిషాల్లో వేడి వేడిగా మనముందు ప్రత్యక్షమవుతుంది. అరబ్, పర్షియన్ సేనలతో పాటు అరబిక్ ఎడారుల మీదుగా ప్రయాణించి హైదరాబాద్ చేరిన ఈ హలీమ్ వెనకాల పెద్ద కథే ఉంది. విదేశాలనుంచీ వచ్చినవారితోపాటు వారి వంటలూ ఆహారపుటలవాట్లూ కూడా స్థానిక సంస్కృతితో మమేకమ య్యాయి. అసఫ్ జాహీల కాలం నుండీ హలీమ్ వంటకం అంతఃపురాల్లో తయారవుతున్నా అది బయటి ప్రజల్లోకి వచ్చింది మాత్రం 1930 దశకం తర్వాతే. అరబ్బులు దీన్ని హరీస్ అనీ హరిషా అనీ అనేవారు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత సంపన్నులైన నిజాం రాజులది విలాసవంతమైన జీవనశైలి. వివిధ దేశాలనుంచీ గొప్ప గొప్ప వంటవాళ్లను రప్పించేవారు. ప్రభువులను మెప్పించడానికి వారు పోటీలు పడి నోరూరించే వంటలను తయారుచేసేవారు. అలాంటి వాటిలో హలీమ్ ఒకటి. ఇక్కడి వారి అభిరుచులకు తగినట్లుగా సుల్తాన్ నవాజ్ జంగ్ హలీమ్ తయారీలో వాడే సుగంధద్రవ్యాల్లో మార్పులు చేర్పులు చేశారు. ఆయన ద్వారా ప్రాచుర్యంలోకి వచ్చిందే ఇప్పటి హైదరాబాదీ హలీమ్. కారం, చింతపండు వాడని ఏకైక హైదరాబాదీ వంటకం. నిమ్మచెక్క, పుదీనా, వేయించిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, ఎండుపండ్లను కేవలం అలంకరణ(గార్నిషింగ్)కి వాడతారు. ఇతర దక్కనీ వంటకాలన్నీ తెలంగాణ ప్రాంత ఆహారపుటలవాట్ల ప్రభావానికి లోను కాగా హలీమ్ మాత్రం తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. అరబ్బుల హలీమ్‌లో గరమ్ మసాలా ఎక్కువ. హైదరాబాదీ హలీమ్‌లో అవి తక్కువే.

### శతాబ్దాల చరిత్ర

ఆరవ శతాబ్దంలో పర్షియా రాజు ఖుస్రో వల్ల ఈ వంటకంఇఇఇ బాగా ప్రాచుర్యం పొందిందని 'ద లెజెండరీ క్విజిన్ ఆఫ్ పర్షియా' అనే పుస్తకంలో మార్గరెట్ షైదా పేర్కొన్నారు. ఏడో శతాబ్దంలో ముస్లింలు పర్షియాను ఆక్రమించిన తర్వాత అక్కడికి వెళ్లిన మహ్మద్ ప్రవక్తకు ఈ పర్షియన్ వంటకం ఎంతో నచ్చిందట. ఆయన వల్ల మధ్య ప్రాచ్యం అంతటా ఇది ప్రాచుర్యం పొందిందనీ చాలా అరబ్ దేశాల్లో దీన్నే హరిసా అంటారనీ మార్గరెట్ రాశారు. అప్పటిదే మరో సంగతి... యెమన్ దేశానికి చెందిన ప్రతినిధుల బృందం ఒకటి డమాస్కస్ ఖలీఫ్ ముక్కెయాని కలిసింది. రెండు దేశాల మధ్యా రాజకీయ చర్చలు జరగాల్సి ఉంది. కానీ వారలా వచ్చీ రాగానే 'మీకు హలీమ్ చేయడం వచ్చా' అని నిస్సంకోచంగా అడిగేశారు ఖలీఫ్. వాళ్లు వచ్చని చెప్పడంతో ఆయన ఆనందానికి అవధుల్లేవు. గతంలో ఓసారి ఖలీఫ్ అరేబియా వెళ్లినప్పుడు ఆ వంటకం రుచి చూశారనీ దాని రుచి మర్చిపోలేకే ఆయనలా అడిగేశారనీ 'ఎ ప్రిన్స్‌లీ లెగసీ–హైదరాబాదీ క్విజిన్ అండ్ బిర్యానీ' అనే పుస్తకంలో ప్రతిభా కరణ్ రాశారు.

హలీమ్ కేవలం ముస్లింల వంటకం కాదనీ చాలా పురాతన ఆహారమనీ పర్వత ప్రాంతాల్లో నివసించే కుర్దులు తినేవారనీ అంటారు వంటకాలపై పరిశోధన చేసిన క్లాడియా రోడెన్. లెబనీయులూ, సిరియన్ క్రిస్టియన్లూ చర్చిల వద్ద పేదలకు పంచి పెట్టడానికి పెద్ద మొత్తంలో దీన్ని తయారుచేసేవారనీ చెప్తారు. ఇరాక్‌లో దీన్ని అల్పాహారంగా తీసుకుంటారు. షియా ముస్లింలు మొహర్రం సందర్భంగా చేసుకుంటారు. మొహర్రం నెల రోజులూ సంతాప దినాలుగా పాటించే షియాలు తమను తాము హింసించుకుంటారు. మానసికంగా, భౌతికంగా బలహీనమై పోతారు. అందుకే పోషకాలు ఎక్కువ ఉండే హలీమ్‌ను చేసుకుని తినేవారట. 14వ శతాబ్దానికి చెందిన ప్రఖ్యాత యాత్రా చరిత్రకారుడు ఇబన్ బటూటా పర్షియన్ల ఆతిథ్యం గురించి గొప్పగా రాశాడు. అతిథులు ఎవరైనా సరే వారికి నెయ్యి, మాంసం, గోధుమతో చేసిన ఈ వంటకాన్ని తప్పనిసరిగా వడ్డించాల్సిందేనట. ఇక హలీమ్ గురించి పేర్కొన్న తొలి వంటల పుస్తకం 10వ శతాబ్దికి చెందింది. 'కితాబ్ అల్–తబిక్' అనే పుస్తకంలో దీని గురించి రాసిన వర్ణన చూస్తే ఇప్పటి హలీమ్‌కీ దానికీ సుగంధ ద్రవ్యాల వాడకంలో మినహా ఇతరత్రా తేడా లేదు. ఇది మొఘలుల ద్వారా ఉత్తర భారతానికీ పరిచయమైందని కొందరంటారు. అయితే హైదరాబాద్‌లో తప్ప మరెక్కడా దీని తయారీ కొనసాగిన ఆనవాళ్లు లేవు. 'హలీమ్' అన్న పదానికి అరబిక్ భాషలో 'ఓర్పు' అని అర్థం. సుదీర్ఘమైన దీని తయారీ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని రుచికరమైన ఆ పదార్థాన్ని తినాలంటే ఓపిక పట్టాలని ఆ పేరు పెట్టి వుంటారంటారు చరిత్రకారులు.



### అప్పుడు ఐదు పైసలు!

నవాబుల వంటిళ్లను దాటి తొలుత ప్రజల్లోకి వచ్చింది హరీస్. అరబిక్ వంటకంగానే పరిచయం చేస్తూ నగరంలోని ఇరానీ హోటళ్లు దీన్ని వినియోగదారులకు వడ్డించడం మొదలెట్టాయి. క్రమంగా హరీస్ స్థానంలోకి హైదరాబాదీ హలీమ్ వచ్చింది. 1950వ దశకంలో తొలిసారిగా చార్మినార్ దగ్గరున్న మదీనా హోటల్ రంజాన్ సమయంలో హలీమ్‌ని విక్రయించింది. అప్పుడు దీని ధర ప్లేటు ఐదు పైసలు. ఆ తర్వాత మెల్లగా నగరంలోని ఇరానీ హోటళ్లన్నీ హలీమ్‌ను విక్రయించడం మొదలెట్టాయి. సంప్రదాయ హలీమ్ ప్రధానంగా రెండు రకాలే. ఒకదాంట్లో మాంసంతో పాటు గోధుమ, బార్లీ, మసాలా దినుసులు వాడతారు. రెండో రకంలో వేర్వేరు పప్పు ధాన్యాలు కూడా వాడతారు. ఇటీవల కాలంలో ప్రజల్లో కొలెస్టరాల్ స్పృహ పెరగడంతో మాంసానికి బదులు చికెన్ వాడి హలీమ్ తయారుచేస్తున్నారు. మాంసాన్ని ముక్క కన్పించకుండా మెత్తగా పేస్టులా మారేలా వండడం సంప్రదాయ పద్ధతి. కానీ ఎప్పుడైతే ఇది వ్యాపారంగా మారిందో దీని తయారీలోనూ కొద్దిగా మార్పులు చోటుచేసుకున్నాయి. ధరను సమర్థించుకోవడానికీ మాంసం వాడినట్లు వినియోగదారులకు నమ్మకం కలిగించడానికీ ముక్కలు కన్పించేలా హలీమ్ తయారుచేస్తున్నారు. ఈ మధ్య కాలంలో శాకాహార హలీమ్ అనీ, చేపల హలీమ్ అనీ రకరకాలు విక్రయిస్తున్నారు. కానీ నిజమైన హలీమ్ అభిమానులు మాత్రం మాంసంతో తయారైన సంప్రదాయ హలీమ్‌కే ఓటేస్తారు. మేక, గొర్రె మాంసాలతోనే కాక పశుమాంసం తోనూ, ఈము పక్షి మాంసంతోనూ కూడా హలీమ్ తయారుచేస్తారు. పాతనగరంలో స్థిరపడిన అరబ్బులు తీపి హలీమ్ చేసి ఉదయం అల్పాహారంగా తీసుకుంటారు. స్థానికులకు మాత్రం హలీమ్‌ని ఇఫ్తార్ సమయంలో ఉపవాసం పూర్తయ్యాక స్టార్టర్‌లా తీసుకోవడం అలవాటు.

### వందల కోట్ల వ్యాపారం

హలీమ్ ఇప్పుడు వందల కోట్ల రూపాయల వ్యాపారం. ఇరానీ హోటళ్ల నుంచీ దీనిని ఒక బ్రాండ్‌గా, హైదరాబాద్ ప్రత్యేకతగా అభివృద్ధి చేసిన ఘనత పిస్తా హౌస్, ప్యారడైజ్, సర్వి లాంటి సంస్థలది. హలీమ్‌ని స్థానికంగా విక్రయించడమే కాక ప్రత్యేకంగా ప్యాక్ చేసి ఇతర ప్రాంతాలకూ సరఫరాచేయడం మొదలెట్టిందీ ఎగుమతులకు తెరతీసిందీ పిస్తా హౌస్. ఒకప్పుడు కొరియర్ సంస్థల సహకారంతో నేరుగా ఇళ్లకే సరఫరా చేసింది. ఇప్పుడు ఆన్‌లైన్లో ఆర్డర్లు తీసుకుని పంపిస్తోంది. మిగతా హోటళ్లన్నీ ఒకే రకం హలీమ్ తయారుచేస్తోంటే పిస్తా హౌస్ బ్రాండ్ పేరూ వ్యాపారమూ పెంచుకోవడానికి కొత్తదారులు వెదికింది. వెజ్, డైట్ హలీమ్‌లను తయారుచేసింది. సర్వి, ప్యారడైజ్, హైదరాబాద్ హౌస్ కూడా హలీమ్ తయారీలో తమదైన ప్రత్యేకతను చాటుతున్నాయి. ఎంతమంది తయారుచేసినా ఎవరి ప్రత్యేకత వారిదే. ఏది బాగుందో తేల్చుకోవడం కష్టమేనంటారు హలీమ్ అభిమానులు. ఇక వీధుల్లో అక్కడికక్కడే తయారుచేసి అమ్మేవారు వేలల్లో ఉంటారు. వారి వల్ల ఇది కాస్త తక్కువ ధరలో లభిస్తోంది. 2014లోనే నగరంలో రూ. 500 కోట్ల హలీమ్ వ్యాపారం జరిగింది. 25వేల మంది అదనంగా ఉపాధి పొందారు. హలీమ్ వండే వంటవాళ్లకు రంజాన్ నెల జీతం లక్ష రూపాయలు ఇస్తారట.

### 50కి పైగా దేశాలకు ఎగుమతి

నగరంలో తయారయ్యే హలీమ్‌లో 28 శాతం 50కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నట్లు అంచనా. రంజాన్ సమయంలో ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లేవారు హైదరాబాదీ హలీమ్‌ను తీసుకెళ్లకుండా వెళ్లరు. విదేశాలకే కాదు... నగరం నుంచీ దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే రైలూ, బస్సు ప్రయాణికులు సైతం హలీమ్ ప్యాకెట్లను తీసుకెళ్లడం తరచూ కన్పించే దృశ్యమే. నగరంలో గత ఏడెనిమిది దశాబ్దాలుగా మారుతూ వచ్చిన సాంఘిక వాతావరణం, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడం, వైవిధ్యమైన ఆహారపుటలవాట్లను ప్రజలు స్వాగతించడం... తదితర పరిణామాలన్నీ హలీమ్ వ్యాపారాభివృద్ధికి తోడ్పడ్డాయి. మినీ భారత దేశంలా భిన్న సంస్కృతులకు నెలవైన ఈ నగరంలో ఒక్క ముస్లింలే కాకుండా కులమత ప్రమేయం లేకుండా హైదరాబాదీలంతా హలీమ్ రుచిని ఆస్వాదిస్తున్నారు. దాంతో నెల రోజుల పాటు తప్పనిసరి లాభాలు సాధించిపెట్టే వ్యాపారంగా మారింది హలీమ్ తయారీ. బయటకు వెళ్లి హలీమ్ తినడానికి సంకోచించిన వారు ఇప్పుడు స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ సంస్థల సహాయంతో ఇంటికే తెప్పించుకోగలుగుతున్నారు. కొన్ని చోట్ల అయితే ఏడాది పొడుగునా హలీమ్ తయారుచేస్తున్నారు. తాజ్ ఫలక్‌నుమా, తాజ్ కృష్ణా లాంటి స్టార్ హోటళ్లు ప్రత్యేక సందర్భాల్లో హలీమ్ తయారు చేసి వడ్డిస్తున్నాయి. ధనవంతుల పెళ్లి విందుల్లోనూ ఇది ముఖ్యమైన అంశమైంది. సెలెబ్రిటీల నుంచి సామాన్యుల దాకా అందరికీ నోరూరించే హలీమ్ గురించి ఓ వార్తాసంస్థ హైదరాబాద్‌లో సర్వే చేసింది. యువకుల నుంచి వృద్ధుల వరకూ పలువురు ఆ సర్వేలో పాల్గొన్నారు. స్త్రీలు కూడా పాల్గొన్న ఆ సర్వేలో 80 శాతం తాము చాలా సార్లు హలీమ్ తిన్నామని చెప్పారు. రంజాన్ నెలలో రోజు విడిచి రోజు తప్పనిసరిగా తింటామని 40 శాతం చెప్పారు. ఆరోగ్యానికి మంచిది కాబట్టి తింటామని 53.8 శాతం చెప్పగా, రుచి కోసమే తింటామని 46.2 శాతం చెప్పారు. ఇదంతా చదివాక మరోసారి హలీమ్ తినాలనిపిస్తోందా? ఫోన్ తీసుకుని ఆన్‌లైన్‌లో ఆర్డరిచ్చేయండి మరి. మీ వూళ్లో హలీమ్ దొరకదంటారా? అయితే వెంటనే హైదరాబాద్ బస్సెక్కేయండి... 'రారండోయ్ హలీమ్ తిందాం' అని హైదరాబాద్ పిలుస్తోంది మిమ్మల్నే!



### తయారీ కూడా ప్రత్యేకమే!

హలీమ్ రుచే కాదు తయారీ కూడా ప్రత్యేకమే. ఇళ్లలో హలీమ్ చేసుకునే ముస్లింలకు ఇది ఒక కళ. నాణ్యమైన పదార్థాలు ఎంచుకోవడం దగ్గర్నుంచీ వాటిని సరైన పరిమాణంలో ఆచితూచి వాడడం వరకూ ఎంతో అంకిత భావంతో హలీమ్ తయారీలో నిమగ్నమవుతారు. అయితే వ్యాపారస్తులూ హోటళ్ల వారూ మాత్రం పెద్ద ఎత్తున తయారుచేయాలి కాబట్టి దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు ఉంటాయి. హలీమ్ వండడానికి ఇటుకలతో పెద్ద పెద్ద బట్టీలు కడతారు. పెద్ద పాత్రలు పెట్టి అవి కనపడకుండా చుట్టూ మట్టితో గోడ కట్టేస్తారు. దాని కిందనుంచీ గంటల తరబడి కట్టెలతో మంటలు పెడుతూ హలీమ్ వండుతారు. ఈ బట్టీల్లో తెల్లవారుజామున మూడింటికే పని మొదలవుతుంది. మాంసాన్ని శుభ్రం చేసి చిన్న ముక్కలుగా చేసి మసాలా దినుసులు కలిపిన నీటిలో ఆరుగంటలపాటు ఉడికిస్తారు. అలా ఉడికేసరికి మాంసం ముక్కల ఆనవాళ్లు లేకుండా దాదాపు కరిగిపోయినట్లు అవుతుంది. ఆ తర్వాత నానబెట్టిన గోధుమ నూక, ఇతర పదార్థాలూ వేసి మరో మూడు గంటల పాటు సన్నని సెగమీద ఉడికిస్తారు. పొడుగాటి తెడ్లతో(ఘోట్‌నీ అంటారు వాటిని) తిప్పుతూ ఉంటారు. దాంతో అందులోని పదార్థాలన్నీ బాగా ఉడికి దాదాపు పేస్టులా తయారవుతాయి. అలా సాయంత్రం అయ్యేసరికి వేడి వేడి హలీమ్ వడ్డించడానికి సిద్ధమవుతుంది. దీన్ని తెల్లవారుజామున (ఉపవాసం ప్రారంభించడానికి ముందు) తినేవారి కోసం మరోసారి వండడం మొదలెడతారు. కొత్తిమీర, నేతిలో ఎర్రగా వేయించిన ఉల్లిపాయ ముక్కలు, జీడిపప్పు, కుంకుమ పువ్వు, నిమ్మచెక్కలతో అలంకరించి వేడి వేడి హలీమ్‌ని వడ్డిస్తారు. అంతర్జాలం అందుబాటులోకి వచ్చాక వంటల వెబ్‌సైట్లలోకి హలీమ్ తయారీ కూడా చేరింది. ప్రఖ్యాత షెఫ్‌లు హలీమ్ తయారీ వీడియోలనూ అప్‌లోడ్ చేశారు. అయితే అవి చూసి ఇళ్లలో తయారుచేసుకునే వారు అరుదే!







## నిర్లక్ష్యంగా వికెట్ చేజార్చుకోవద్దని వార్నింగ్ ఇచ్చా : గవాస్కర్

ఇంగ్లండ్తో జరిగిన టెస్టు సిరీస్లో టీమిండియా యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ పరుగుల వరద పారించాడు. తొమ్మిది ఇన్నింగ్స్లో 89 సగటుతో 712 పరుగులు చేశాడు. ఈ క్రమంలో పలు రికార్డులు బద్దలుకొట్టాడు. రెండు డబుల్ సెంచరీలు సాధించాడు. అంతేగాక మూడు హాఫ్ సెంచరీలు బాదాడు.యశస్వీ జైస్వాల్ ఫామ్ దెబ్బకు ఐసీసీ అవార్డు కూడా లభించింది. ఫిబ్రవరి నెల ఐసీసీ మేటి ఆటగాడి అవార్డును యశస్వీ గెలుచుకున్నాడు. ఈ అవార్డు రేసుకు న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, శ్రీలంక ప్లేయర్ పతుమ్ నిశాంక కూడా పోటీపడ్డారు. అయితే దక్షిణాఫ్రికా పర్యటనలో 22 ఏళ్ల జైస్వాల్కు స్వీట్ వార్నింగ్ ఇచ్చానని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తెలిపాడు. నిర్లక్ష్యంగా వికెట్ చేజార్చుకోవద్దని యశస్వీ జైస్వాల్ను సున్నితంగా మందలించానని గవాస్కర్ పేర్కొన్నాడు. అయితే జైస్వాల్ వయస్సులో ఎవరైనా లెక్కలేనితనంగానే ఉంటారని, అర్థం చేసుకోగలనని తెలిపాడు."యశస్వీ జైస్వాల్ పరుగుల వరద పారించడం, ఎటాకింగ్ క్రికెట్ ఆడటాన్ని చూడటం ఎంతో ఆనందంగా ఉంది. అయితే దక్షిణాఫ్రికా పర్యటనలో తొలి టెస్టు మొదటి రోజు.. హోటల్ లిఫ్ట్లో యశస్వీని సున్నితంగా మందలించాను. అంతకుముందు ట్రినిడాండ్లో వెస్టిండీస్తో జరిగిన టెస్టులో అతడు వికెట్ చేజార్చుకోవడం గురించి చర్చించి హెచ్చరించాను" "అర్ధశతకం సాధించిన తర్వాత బౌలర్లకు వికెట్ను సులువుగా ఇవ్వకూడదని యశస్వీతో చెప్పాను. అతను నా మాట విన్నాడు. ఇంగ్లండ్ టెస్టు సిరీస్లో రెండు డబుల్ సెంచరీలు బాదాడు" అని గవాస్కర్ అన్నాడు. వైజాగ్ టెస్టులో 209 పరుగులు బాదిన యశస్వీ రాజ్కోట్ టెస్టులో 214 పరుగులు చేశాడు. కానీ మిగిలిన టెస్టుల్లో 80, 73, 57తో అర్ధశతకాలు మాత్రమే సాధించాడు. వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోయాడు.దీనిపై సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. "అతడు మూడు హాఫ్ సెంచరీలు సాధించాడు. అయినా 20 ఏళ్ల వయసులో ఉన్న వాళ్లు ఎవరి మాట పట్టించుకోరు. అలాగే భారత క్రికెట్ వల్లే అతను ఈ స్థానంలో ఉన్నట్లు యశస్వీ ఎప్పటికీ మరిచిపోదని భావిస్తున్నా" అని గవాస్కర్ తెలిపాడు.

# గాయంతో డెవాన్ కాన్వే ఔట్



ఐపీఎల్ 2024 సీజన్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ సిద్ధమవుతోంది. మార్చి 22న సొంతమైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో జరిగే తొలి మ్యాచ్తో సీఎస్కే ఈ సీజన్ను మొదలుపెట్టనుంది. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో మరో టైటిల్పై కన్నేసింది. ఇప్పటికే చెన్నై వేదికగా ప్రీ ప్రాక్టీస్ క్యాంప్ ప్రారంభించింది.

ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలంలో జట్టు బలహీనతలను అధిగమించిన సీఎస్కే.. కుర్రాళ్లు, సీనియర్ ఆటగాళ్లతో సమతూకంగా ఉంది. అయితే ఆ జట్టు స్టార్ ఓపెనర్ డెవాన్ కాన్వే గాయంతో ఈ సీజన్కు దూరమవ్వడంతో తుది జట్టులో బరిలోకి దిగే నలుగురు ఓవర్సీస్ ఆటగాళ్లు ఎవరా..? అనేది ఆసక్తికరంగా మారింది.డెవాన్ కాన్వే స్థానంలో న్యూజిలాండ్ ఆల్రౌండర్ రచిన్ రవీంద్ర ఆడనున్నాడు. స్పిన్ ఆల్రౌండర్గా మిచెల్ సాంట్నర్ బరిలోకి దిగనుండగా.. అతనికి మొయిన్ అలీతో పోటీ ఉండనుంది. పేసర్గా మతీష పతీరణతో పాటు ముస్తాఫిజుర్ రెహ్మాన్లో ఒకరు ఆడనున్నారు. మిడిలార్డర్లో డారిల్ మిచెల్ ఆడటం ఖాయం.

ఈ నలుగురు ఆటగాళ్లు ప్రతీ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. బౌలింగ్ విభాగంలో మిచెల్ సాంట్నర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్లకే ప్రాధాన్యత దక్కనుంది.

**తుది జట్టు (అంచనా)**

రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, డారిల్ మిచెల్, అజింక్యా రహానే, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్/మతీష పతీరణ

మహేంద్ర సింగ్ ధోనీ, రవీంద్ర జడేజా, డేవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, మొయిన్ అలీ, శివమ్ దూబే, రాజవర్ధన్ హంగార్గేకర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, తుషార్ దేశ్పాండే, మతీష పతీరణ, సిమ్రాన్జీత్ సింగ్, ప్రశాంత్ సోలాంకి, మహీశ్ తీక్షణ, అజింక్యా రహానే, షేక్ రషీద్, నిశాంత్ సింధు, అజయ్ మండల్ రచిన్ రవీంద్ర(రూ. 1.8 కోట్లు), శార్దూల్ ఠాకూర్(రూ. 4 కోట్లు), డారిల్ మిచెల్(రూ. 14 కోట్లు), సమీర్ రిజ్వీ( రూ. 8.40 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్( రూ. 2 కోట్లు), అవనీష్ అరవెల్లి(రూ. 20 లక్షలు)

### ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ నుంచి
## స్టార్ షట్లర్ పీవీ సింధు నిష్క్రమణ



ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2024లో భారత అగ్రశ్రేణి షట్లర్ పీవీ సింధు గురువారం త్వరగానే నిష్క్రమించింది. బర్మింగ్హామ్లోని యుటిలిటా ఎరీనా వేదికగా రౌండ్-16 మ్యాచ్లో ఓడిపోయింది. చైనాకు చెందిన ప్రపంచ నంబర్ వన్ షట్లర్ అన్సే యంగ్ చేతిలో 21-19, 21-11 తేడాతో వరుస సెట్లలో సింధు ఓటమిపాలయ్యింది. 42 నిమిషాల్లోనే ఈ మ్యాచ్ ముగిసింది. తొలి సెట్లో హోరాహోరీగా తలపడిన సింధు.. రెండవ సెట్లో ఆ స్థాయి ప్రదర్శన చేయలేకపోయింది. అంతకుముందు రౌండ్-32లో జర్మనీకి చెందిన షట్లర్ వోన్నే లీపై సింధు విజయం సాధించిన విషయం తెలిసిందే. 2023 సీజన్లో పేలవ ప్రదర్శన చేసిన సింధు ఇటీవలే ముగిసిన ప్యారిస్ ఓపెన్ 2024లో క్వార్టర్-ఫైనల్ వరకు చేరుకొని ఫర్వాలేదనిపించింది. సింధు ఓటమితో ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ సింగిల్స్ విభాగంలో ఆశలన్నీ స్టార్ షట్లర్ లక్ష్య సేన్పైనే ఉన్నాయి. రౌండ్-16లో నాల్గవ సీడ్ ప్లేయర్ అండర్స్ ఆంటోన్సెన్పై లక్ష్యసేన్ పోరాడి విజయం సాధించిన విషయం తెలిసిందే. మరోవైపు డబుల్స్ విభాగంలో భారత టాప్ జోడీ సాత్విక్ - చిరాగ్ జోడి పురుషుల రౌండ్-16లో ఇండోనేషియా జంట మహమ్మద్ షోహిబుల్ ఫిక్రి-బగాస్ మౌలానాతో తలపడనుంది. ఇక మహిళల డబుల్స్ రెండో రౌండ్లో తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జోడీ జియాన్-జెంగ్ యూతో పోటీ పడనుంది.

### అజింక్యా రహానే సహకారంతో
## మ్యాచ్ విన్నర్ అయ్యా!



ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024 గెలవడం చాలా సంతోషంగా ఉందని అండర్ 19 సెన్సేషన్, ముంబై క్రికెటర్ ముషీర్ ఖాన్ తెలిపాడు. విదర్భతో వాంఖడే వేదికగా జరిగిన ఫైనల్లో ముంబై 169 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. రంజీ ట్రోఫీ చరిత్రలో 42వ సారి ఛాంపియన్గా నిలిచింది. ఈ ఫైనల్ మ్యాచ్ సెకండ్ ఇన్నింగ్స్లో సెంచరీతో రాణించిన ముషీర్ ఖాన్.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కీలక మ్యాచ్లో సత్తా చాటడం పట్ల గర్వంగా ఉందని చెప్పాడు. అజింక్యా రహానే సహకారంతోనే తాను సెంచరీ చేయగలిగానని చెప్పాడు. 'ఈ ఇన్నింగ్స్ నాకు చాలా ముఖ్యమైనది. ముంబై జట్టు కోసం వీలైనంత వరకు క్రీజులో ఉండాలని భావించాను. బ్యాటింగ్కు వచ్చిన ప్రతీ ఒక్కరితో భాగస్వామ్యాలు నెలకొల్పడంపై ఫోకస్ పెట్టాను. రహానేతో కలిసి బ్యాటింగ్ చేయడం ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చింది. బ్యాటింగ్ చేస్తున్నంత సేపు ఆయన నాతో మాట్లాడుతూనే ఉన్నారు. మా ఇద్దరి మధ్య మంచి అవగాహన కుదిరింది. వీలైనంత వరకు చెత్త షాట్లు ఆడకుండా స్ట్రైట్ బ్యాట్తో ఆడాలని నిర్ణయించుకున్నాం. స్టార్ ఆటగాళ్లతో కలిసి ముంబై డ్రెస్సింగ్ రూమ్ను పంచుకోవడం చాలా గర్వంగా ఉంది.ముంబై జట్టు 42వ సారి రంజీ ట్రోఫీ గెలవడం సంతోషంగా ఉంది. ఇంకా నేను ఆడాల్సింది చాలా ఉంది. నా ప్రక్రియపై నేను ఫోకస్ పెట్టాను.'అని ముషీర్ ఖాన్ చెప్పుకొచ్చాడు.538 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ 368 పరుగులకు ఆలౌటైంది. ఓవర్నైట్ స్కోరు 248/5తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన విదర్భ నిలకడగా ఆడింది. కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (102; 199 బంతుల్లో), హర్ష్ దూబె (65; 128 బంతుల్లో) సాధికారికంగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించారు. తొలి సెషన్లో ముంబై బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. అయితే వారిద్దరి 130 పరుగుల భాగస్వామ్యం అనంతరం విదర్భ పతనం మొదలైంది. 15 పరుగులకే విదర్భ చివరి అయిదు వికెట్లు కోల్పోయింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్లో ముంబై 224 పరుగులకు ఆలౌటైంది. అనంతరం విదర్భ 45.3 ఓవర్లలో 105 పరుగులకు కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్లో ముంబై 418 పరుగుల భారీ స్కోర్ చేయడంతో విదర్భ ముందు భారీ లక్ష్యం నమోదైంది.

### భారత్తో పోలికనా?
# దిక్కులేని స్థితిలో ఉన్నాం



దేశ సరిహద్దుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్లు కొన్నేళ్ల నుంచి జరగట్లేదు. ఆసియా కప్ కోసం టీమిండియాను తమ దేశానికి రప్పించడానికి పాకిస్థాన్ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ అది సాధ్యం కాలేదు. ఐసీసీని శాసించే స్థాయికి చేరుకున్న భారత్పై మైదానంలో, బయటా పైచేయి సాధించాలనుకుంటున్న పాకిస్థాన్కు ఎప్పటికీ నిరాశే మిగులుతోంది.

ప్రపంచ మెగా లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్లో పాకిస్థాన్ ప్లేయర్లుకు ఎంట్రీయే లేదు. ఆ రెండు నెలల సమయంలో పాక్ ఆటగాళ్లు, మాజీల బాధ వర్ణనాతీతం. భారత్పై అక్కసు వెళ్లగక్కడంలో వాళ్లంతా బిజీబిజీగా ఉంటుంటారు. ఐసీసీపై ఒత్తిడి చేస్తూ ఏదో ఒక సిరీస్ ఆడాలని ట్రై చేస్తుంటారు.

అయితే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దుస్థితిని తాజాగా ఆ దేశ దిగ్గజ ఆటగాడు వసీమ్ అక్రమ్ అంగీకరించడటం గమనార్హం. భారత్లోని ధర్మశాల వంటి సుందరమైన స్టేడియాన్ని పాకిస్థాన్ ఎందుకు నిర్మించలేకపోతుందని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు వసీమ్ అక్రమ్ బదులిచ్చాడు. వాళ్ల క్రికెట్ బోర్డు పరిస్థితిని అక్రమ్ వెల్లడించాడు. ఉన్న స్టేడియాలను మెయింటైన్ చేయడానికే తమకు దిక్కులేదనే నిజాన్ని ఒప్పుకున్నాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై విమర్శలు గుప్పించాడు.

'భారత్లోని ధర్మశాల, న్యూజిలాండ్లోని క్వీన్స్టౌన్ వంటి అందమైన స్టేడియాలను దేశ ఉత్తరాన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎందుకు నిర్మించాలనుకోవట్లేదు?' అని ఓ అభిమాని వసీమ్ అక్రమ్ను ప్రశ్నించాడు. దానికి వసీమ్ అక్రమ్ ఇలా బదులిచ్చాడు. "మా వద్ద ఉన్న మూడు స్టేడియాల నిర్వహణే సక్రమంగా చేయలేకపోతున్నాం. మళ్లీ కొత్త స్టేడియాన్ని నిర్మిస్తామనుకుంటున్నారా? మా గడ్డాఫీ స్టేడియం పైకప్పును ఎప్పుడైనా చూశారా? డ్రోన్ సహాయంతో ఎప్పుడైనా ఆ స్టేడియాన్ని చూపించడాన్ని మీరు గమనించారా?"

"ఉన్న మూడు స్టేడియాలనే సరిగా నిర్వహించలేకపోతున్నాం. కొత్త స్టేడియాన్ని నిర్మించాలని కలను మాత్రమే మనం కనగలం. ఇక్కడ నూతన స్టేడియాన్ని సిద్ధం చేయడానికి అనువైన స్థలం కూడా ఉంది. అబ్బాటబాద్ సుందరమైన మైదానం" అని వసీమ్ అక్రమ్ పేర్కొన్నాడు.

ఇటీవల ఇంగ్లండ్తో చివరి టెస్టును భారత్ ధర్మశాల వేదికగా ఆడిన విషయం తెలిసిందే. హిమాలయాల మధ్య ఉన్న ఈ స్టేడియం ప్రపంచంలోని అందమైన మైదానాల్లో ఒకటి. సముద్ర మట్టానికి 1457 మీటర్ల ఎత్తులో ఈ స్టేడియం ఉండటం విశేషం. ఈ స్టేడియం నిర్వహణను హిమాచల్ప్రదేశ్ క్రికెట్ అసోషియేషన్ గొప్పగా నిర్వర్తిస్తుంది.

### రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
## విరాట్ కోహ్లీ లేకుండానే ప్రాక్టీస్



ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న మరో వారం రోజుల్లోనే ఆరంభం కానుంది. మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య తొలి మ్యాచ్తో ఈ టోర్నీ ఆరంభం కానుంది. ఇప్పటికే అన్ని జట్లు ప్రాక్టీస్ మొదలుపెట్టాయి. టోర్నీలో ఆరంభ మ్యాచ్ ఆడబోతున్న ఆర్సీబీ కూడా ప్రీ-టోర్నమెంట్ క్యాంపును షురూ చేసింది. ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఆర్సీబీ కీలక అప్డేట్ ఇచ్చింది. కెప్టెన్ డుప్లెసిస్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోను షేర్ చేసింది. బ్యాట్తో బంతిని తరలించే ముందు నిశితంగా గమనించాలి అని క్యాప్షన్ ఇచ్చింది. కాగా డుప్లెసిస్తో పాటు కీలక ఆటగాళ్లు జట్టుతో కలిశారు. అయితే ఆ టీమ్ మాజీ కెప్టెన్, టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇంకా జట్టుతో కలవలేదు. ఐపీఎల్ 2024 ఎడిషన్ ఆరంభానికి 8 రోజుల తక్కువ సమయం మాత్రమే ఉన్నప్పటికీ కోహ్లీ ఇంకా ఆర్సీబీ శిబిరంలో చేరకపోవడం ఆసక్తికరంగా మారింది.

ఆఫ్ఘనిస్థాన్తో టీ20 సిరీస్ తర్వాత క్రికెట్కు దూరంగా కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో గత కొంతకాలంగా అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉంటున్నాడు. 2024 జనవరిలో ఆఫ్ఘనిస్థాన్తో జరిగిన టీ20 సిరీస్ తర్వాత మళ్లీ మైదానంలో అడుగుపెట్టలేదు. స్వదేశంలో ఇంగ్లండ్తో జరిగిన ఐదు మ్యాచ్ల టెస్టు సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ఈ నేపథ్యంలో జూన్ నెలలో ఆరంభం కానున్న టీ20 వరల్డ్ కప్ జట్టులో కోహ్లీకి చోటు దక్కకపోవచ్చుంటూ ఇటీవల కథనాలు కూడా వెలువడిన విషయం తెలిసిందే. ఇదిలావుంచితే కోహ్లీ భార్య అనుష్క శర్మ ఫిబ్రవరి 15న మగబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే.

# శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌కు దూరం

టీమిండియా యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్కు దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే టీమిండియాలో చోటు, సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయస్కు మరో బిగ్ షాక్ తగిలింది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్లో అతను పాల్గొనడంపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితికి 'బీసీసీఐ అహం' కారణమని నెటిజన్లు, క్రికెట్ అభిమానులు మండిడుతున్నారు. అసలేం జరిగిదంటే..

ఇంగ్లండ్తో జరిగిన టెస్టు సిరీస్లో చివరి మూడు టెస్టులకు శ్రేయస్ అయ్యర్ ఎంపిక కాలేదు. జట్టులో చోటు కోల్పోవడానికి కారణం అతను గాయం తిరగబెట్టడమే అని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ఫామ్ లేని కారణంతో సెలక్టర్లు అతడిపై వేటు వేశారని తర్వాత తెలిసింది. మరోవైపు ఇదే సమయంలో గాయం కారణంతో శ్రేయస్ రంజీ క్వార్టర్ ఫైనల్లో పాల్గొనలేదు. కానీ రంజీలో పాల్గొనడానికి శ్రేయస్ ఫిట్గా ఉన్నాడని బీసీసీఐకి ఎన్సీఏ నివేదిక అందించింది. దీంతో శ్రేయస్ కావాలనే రంజీకి డుమ్మా కొట్టాడని బీసీసీఐ కన్నెర్ర చేసింది. ఆ తర్వాత కొన్ని రోజులకే ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్లో శ్రేయస్ పేరును తొలగించింది. ఈ నాటకీయ పరిణామాల మధ్య శ్రేయస్ అయ్యర్ తిరిగి రంజీ ట్రోఫీలో బరిలోకి దిగాడు.ముంబై తరఫున తమిళనాడుతో సెమీఫైనల్ ఆడాడు. విదర్భతో జరిగిన ఫైనల్లోనూ బరిలోకి దిగాడు. సెకండ్ ఇన్నింగ్స్లో వన్డే తరహాలో 95 పరుగులు సాధించాడు. భారీ షాట్కు ప్రయత్నించి సెంచరీ కోల్పోయాడు. అయితే అతని వెన్నునొప్పి మళ్లీ తిరగబెట్టింది. దీంతో ఫైనల్లో వరుసగా రెండు రోజులు మైదానంలోకి అడుగుపెట్టలేదు. అంతేకాదు, గాయం తీవ్రత చూస్తే ఐపీఎల్ సగం మ్యాచ్లకు శ్రేయస్ అయ్యర్ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి సీజన్కు కూడా అతను అందుబాటులో ఉండకపోయే అవకాశాలూ ఉన్నాయి. జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్కు ఎంపిక కావాలంటే శ్రేయస్ అయ్యర్కు ఉన్న ఒకే ఒక్క ఛాన్స్ ఐపీఎల్ ప్రదర్శనే. కానీ ఇప్పుడు లీగ్కు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ తీరుపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఆటగాళ్ల గాయాలపై స్పష్టమైన అవగాహన లేకుండా బీసీసీఐ మొండి వైఖరి చూపిస్తుందని విమర్శిస్తున్నారు. గతంలో బుమ్రా ఫిట్గా ఉన్నాడని ఎన్సీఏ ఇచ్చిన తప్పుడు నివేదికను గుర్తుచేస్తున్నారు. శస్త్రచికిత్స చేయించుకున్న కారణంగా శ్రేయస్ గత ఐపీఎల్ సీజన్కు దూరమయ్యాడని, ఇప్పుడు బీసీసీఐ అహం కారణంగా మరోసారి లీగ్కు దూరమవుతున్నాడని కామెంట్లు చేస్తున్నారు.



## లండన్ నుంచి స్వదేశానికి పయనమైన షమీ



లండన్లో చీలమండ గాయానికి సర్జరీ చేయించుకున్న భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ తిరిగి స్వదేశానికి బయల్దేరాడు. సర్జరీ విజయవంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వస్తున్నట్లు షమీ ట్వీట్ చేశాడు. ఈ సందర్భంగా విమానంలో దిగిన ఫొటోలను అతడు తన ట్వీట్కు జోడించాడు. తదుపరి అధ్యాయాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నా. మీ మద్దతు, ప్రేమకు ధన్యవాదాలు అని షమీ తన ట్వీట్లో పేర్కొన్నాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడు త్వరగా కోలుకోవాలని కోరుతూ.. 'గెట్ వెల్ సూన్' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, షమీ గతేడాది స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్ కప్లో గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అతడు క్రికెట్కు దూరంగా ఉంటున్నాడు. మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్లో కూడా ఆడడం లేదని ఇటీవలే బీసీసీఐ ప్రకటించింది. తిరిగి ఈ ఏడాది సెప్టెంబర్లో స్వదేశంలో బంగ్లాదేశ్తో జరిగే సిరీస్కు షమీ అందుబాటులో ఉంటాడని బీసీసీఐ సెక్రటరీ జై షా వెల్లడించారు.

# వెయ్ దరువెయ్
## 80 శాతం కామెడీ, ఫ్యామిలీ ఎమోషనల్ టచ్



సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పోత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్. మార్చి 15న సినిమాను గ్రాండ్గా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరో సాయిరామ్ శంకర్ సినిమా గురించిన విశేషాలను తెలియజేశారు.. దర్శక నిర్మాతలు కలిసి సినిమా చేయాలనుకున్నారు. స్క్రిప్ట్ అంతా రెడీ కూడా అయ్యింది. నేను కూడా సినిమా చేయాలనుకుంటున్నాను. అప్పుడు కార్తీక్ అనే కామన్ ఫ్రెండ్ మమ్మల్ని కలిపాడు. అలా సినిమా ట్రాక్ ఎక్కింది. వెయ్ దరువెయ్ అనేది కమర్షియల్ టైటిల్ అయినప్పటికీ దానికి జస్టిఫికేషన్ ఉంటుంది. అలాగే హీరో క్యారెక్టర్ జోవియల్‌గా ఉంటుంది. సమాజంలో ఓ సమస్యపై హీరో చేసే చిన్నపాటి పోరాటమే ఈ చిత్రం.

బంపర్ ఆఫర్ మూవీ నా బాడీలాంగ్వేజ్‌కి తగ్గట్లు ఉండే చిత్రం. ఆ తర్వాత ఈ కథ నాకు అలా అనిపించింది. కామెడీ నాకు బాగా ఇష్టం. వెయ్ దరువెయ్ విషయానికి వస్తే ఇందులో 80 శాతం కామెడీ, చిన్న ఫ్యామిలీ ఎమోషనల్ టచ్ ఉంటుంది. నేను వరుస సినిమాలు చేస్తున్నాను. అయితే అవన్నీ రిలీజ్కి సిద్ధమవుతున్నాయి. మార్చి 15న వెయ్ దరువెయ్ రిలీజ్ అయితే వచ్చే నెలలో ఒక పథకం ప్రకారం, మే నెలలో రీసౌండ్ రిలీజ్ అవుతుంది. ఈ మూడు మూవీస్ చేయటానికి ఐదేళ్ల సమయం పట్టింది. అందుకు కారణం మధ్యలో కోవిడ్ చాలా బాగా డిస్ట్రబ్ చేసేసింది. అలా కొన్ని పరిస్థితులతో కాస్త గ్యాప్ కనిపిస్తుంది. వెయ్ దరువెయ్ మూవీని 35 రోజుల్లో పూర్తి చేశాం. అందుకు కారణం దర్శకుడు నవీన్ రెడ్డి, నిర్మాత దేవరాజ్ పోతూరుగారి ప్లానింగ్. ఇందులో నాలుగు పాటలు, ఫైట్స్ ఉన్నప్పటికీ అంత త్వరగా పూర్తి చేయటానికి వారు ముందు చేసుకున్న ప్రీ ప్రొడక్షన్ వర్క్‌తో పాటు అందరూ ఇచ్చిన సపోర్ట్ అనే చెప్పాలి. ఆడియెన్స్‌ను సినిమా ఎంగేజ్ చేస్తే చాలు. సినిమా సక్సెస్ను వాళ్లు డిసైడ్ చేస్తారు. ఫార్మేట్లతో వాళ్లకు సంబంధం ఉండదు.

# ఏప్రిల్ 5న భరతనాట్యం



సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్పై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు, టెంపర్ వంశీ వంటి అనేక మంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.లీడ్ పెయిర్ పై చిత్రీకరించిన రొమాంటిక్ నంబర్ చేసావు ఏదో మాయను విడుదల చేసిన మేకర్స్ సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 5న వేసవిలో 'భరతనాట్యం' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధంగా ఉంది. సమ్మర్ హాలిడేస్ ను సినిమా క్యాష్ చేసుకోబోతోంది. తన కథలో హీరోలా జీవితంలో చాలా సమస్యలను ఎదుర్కొనే ఔత్సాహిక ఫిల్మ్ మేకర్‌గా ఇందులో సూర్య తేజ కనిపించబో తున్నారు. ప్రోమోల్లో సూర్యతేజ తన నటనతో ఆకట్టుకున్నాడు.

# ఆకట్టుకునేలా కళింగరాజు ఫస్ట్ లుక్



నాటకం సినిమాతో హీరోగా ఆశిష్ గాంధీ, దర్శకుడిగా కళ్యాణ్ జీ గోగణకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. మళ్లీ ఈ ఇద్దరూ కలిసి ఓ ప్రాజెక్ట్ను చేయడం విశేషం. ఆశిష్ గాంధీ, కళ్యాణ్ జీ గోగణ కాంబోలో రిజ్వాన్ ఎంట ర్టైన్మెంట్స్, శ్రీ స్పెక్ట్రమ్ స్టూడియోస్, సుందరకాండ మోషన్ పిక్చర్స్, కళ్యాణ్ జీ కంటెంట్ పిక్చర్స్ సంయు క్తంగా నిర్మిస్తున్న చిత్రానికి కళింగరాజు అనే టైటిల్ను ఫిక్స్ చేశారు. టైటిల్తో పాటుగా ఫస్ట్ లుక్కు విడుదల చేశారు. కళ్యాణ్జీ గోగణ, ఆశిష్ గాంధీ కాంబోలో వస్తున్న కళింగ రాజు చిత్రాన్ని రిజ్వాన్, శ్రీ సాయి దీప్ చాట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కళింగరాజు మూవీకి సంబం ధించిన టైటిల్, ఫస్ట్ లుక్కు బుధవారం నాడు లాంచ్ చేశారు. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో ఊరి వాతావరణం కనిపిస్తోంది. ఇక ఆశిష్ గాంధీ కుర్చీ మీద కూర్చున్న తీరు, రక్తంతో తడిచిన ఆ కత్తి, రక్తపు మరకలతో కూడిన ఆ పాల క్యాన్ ఇదంతా చూస్తుంటే సినిమా అంతా రా అండ్ రస్టిక్గా ఉండేలా కనిపిస్తోంది.

# యమధీర టీజర్ లాంచ్



కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీశాంత్ నెగిటివ్ రోల్ ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర. శ్రీమందిరం ప్రొడక్షన్స్ లో వేదాల శ్రీనివాస్ గారు తొలి చిత్రం గా వస్తున్న సినిమా యమధీర. ఈ సినిమాలో నాగబాబు గారు, ఆలీ గారు, సత్య ప్రకాష్ గారు, మధు సూధన్ గారు తదితరులు కీలకపాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా టీజర్ ప్రముఖ నటులు ప్రొడ్యూసర్ అయినటువంటి అశోక్ కుమార్ గారు లాంచ్ చేయడం జరిగింది. ప్రొడ్యూసర్ వేదాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ...ఇది తన మొదటి చిత్రం అని, సినిమాల మీద ప్యాషన్ తో శ్రీమందిరం ప్రొడక్షన్స్ స్టార్ట్ చేశానని, ప్రేక్షకులు తమని ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. తన ఆహ్వానాన్ని మన్నించి వచ్చి యమధీర సినిమా టీజర్ లాంచ్ చేసిన తన స్నేహితుడు యాక్టర్, ప్రొడ్యూసర్ అయినటువంటి అశోక్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే యమధీర సినిమా థియేటర్లో రిలీజ్ కానుంది అని వేదాల శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ... తన స్నేహితులు వేదాల శ్రీనివాస్ గారు కొత్తగా శ్రీమందిరం ప్రొడక్షన్స్ మొదలుపెట్టడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. శ్రీమందిరం ప్రొడక్షన్స్ లో తొలి చిత్రంగా వస్తున్న యమధీర చాలా బాగా ఆడాలని అలాగే మరెన్నో చిత్రాలు శ్రీ మందిరం ప్రొడక్షన్స్ లో రావాలని ఆయన అన్నారు. కన్నడలో 90కు పైగా సినిమాలలో నటించిన కోమల్ కుమార్ గారు ఈ సినిమా లో కథానాయకుడిగా నటించడం విశేషం అని అన్నారు. క్రికెటర్ శ్రీశాంత్ ఫాస్ట్ బౌలర్ గా మైదానం లో చూపే దూకుడు ని ప్రతినాయకుడిగా చూపించే అవకాశం ఉంది అన్నారు.

# కమల్‌హాసన్ నిర్మాణంలో శృతిహాసన్, లోకేష్‌కనగరాజ్







ఉలగనాయగన్ కమల్ హాసన్ తెలుగు, తమిళ భాషల్లో విడు దల కానున్న మ్యూజిక్ వీడియో 'ఇనిమెల్'తో లోకేష్ కనగరాజ్ ను నటుడిగా పరిచయం చేస్తున్నారు. ఆర్కెఎఫ్ఐ బ్యానర్ పై కమల్‌హాసన్, ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా ఈ మ్యూజిక్ వీడియోను నిర్మిస్తున్నారు. మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌ను వెరీ ట్యాలెంటెడ్ శృతి హాసన్ స్వరపరిచి, కాన్సెప్ట్ చేశారు. ఈ వీడియోలో లోకేష్ కనగరాజ్‌తో పాటు కనిపించనున్నారు. కమల్ హాసన్ ఇనిమెల్ కు లిరిక్ రైటర్ కూడా. కమల్ హాసన్, లోకేష్ కనగరాజ్ గతంలో 'విక్రమ్' అనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందించారు. ద్వారకేష్ ప్రభాకర్ దర్శకత్వం వహించిన ఈ మ్యూజిక్ వీడియో కోసం వారు మళ్లీ చేతులు కలిపారు. భువన్ గౌడ సిని మాటోగ్రాఫర్, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్. శ్రీరామ్ అయ్యంగార్ ప్రొడక్షన్ డిజైనర్.

# గుడ్ బ్యాడ్ అగ్లీ జూన్‌లో ప్రారంభం



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్, స్టార్ హీరో అజిత్ కుమార్తో తమ కొత్త ప్రాజెక్ట్ను అధికారికంగా అనౌన్స్ చేయడంపై ఆనందంగా ఉంది. గుడ్ బ్యాడ్ అగ్లీ అనే టైటిల్తో రూపొందే ఈ తెలుగు- తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. "దిగ్గజ స్టార్ అజిత్ కుమార్ సర్తో కలిసి పని చేయడం గౌరవంగా భావిస్తున్నాను. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ స్క్రిప్ట్, కథనం అద్భుతంగా వున్నాయి. అభిమానులు, సినిమా ప్రేమికులకు గ్రిప్పింగ్, ఆకట్టుకునే సినిమాటిక్ అనుభవాన్నిఅందించడానికి మేము సంతోషిస్తున్నాము. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ.."అజిత్ కుమార్ సర్తో జట్టుకట్టడం ఆనందంగా ఉంది. అధిక్ అద్భుత దర్శకత్వ ప్రతిభ అతని మునపటి చిత్రాల్లో చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఈ కొత్త చిత్రం నెక్ట్స లెవల్ లో వుండబోతుంది.' అన్నారు. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరి జీవితం లోనూ, కెరీర్లోనూ అమూల్యమైన క్షణాలు ఉంటాయి, ఇది నా జీవితంలో అద్భుతమైన క్షణం. నా మ్యాట్నీ ఐడల్ ఎకె సర్తో కలిసి పనిచేయడం చాలా నా చిరకాల కల. ఈ సిని మాతో ఆ కలగా నేరవేరడం ఆనం దంగా వుంది. ఈ అవకాశం కల్పిం చిన నిర్మాతలు నవీన్ యెర్నేని సర్, రవిశంకర్ సర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్ట్లలో ఒకటిగా రూపొంద నున్న ఈ చిత్రానికి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

# ది 100 మంచి సందేశంతో అద్భుతంగా వుంది



ఆర్కే సాగర్ని విక్రాంత్ ఐపీఎస్ గా పరిచయం చేస్తూ 'ది 100' ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ను లాంచ్ చేసిన మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు మొగలిరేకులు ఫేమ్ ఆర్కే సాగర్, రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వంలో 'ది 100' అనే కొత్త చిత్రంతో రాబోతు న్నారు. క్రియా ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె తారక్ రామ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్టుక్, మోషన్ పోస్టర్ను భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్యనాయుడు లాంచ్ చేశారు. మోషన్ పోస్టర్ లాంచ్‌కు ముందు ఈ సినిమాని వెంకయ్యనాయుడుగారు వీక్షించారు. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ లో ఆర్కే సాగర్ విక్రాంత్ ఐపీఎస్‌గా పరిచయం అయ్యారు. ఖాకీ దుస్తులు ధరించి, చేతిలో తుపాకీతో కనిపించారు. స్పోర్టింగ్ షేడ్స్, అతని ముఖంలో ఇంటన్సిటీని గమనించవచ్చు. మోషన్ పోస్టర్ నెంబర్ 100 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది. ఇది కేవలం ఒక నెంబర్ కాదు, ఇది ఒక ఆయుధం అని క్లిప్లో చూప బడింది. మిషా నారంగ్ కథానాయికగా నటిస్తుండగా, ధన్య బాలకృష్ణ కీలక పాత్రలో కనిపించను న్నారు. ప్రముఖ టెక్నీషియన్లు ఈ సినిమాలో పని చేస్తున్నారు. శ్యామ్ కె నాయుడు డీవోపీగా పని చేస్తుండగా, హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. అమర్ రెడ్డి కుడుముల ఎడిటర్. చిన్నా ప్రొడ క్షన్ డిజైనర్. ఆర్కే సాగర్ ఇంటెన్స్ పోలీస్‌గా కనిపించనున్న ఈ చిత్రానికి సుధీర్ వర్మ పేరిచర్ల డైలాగ్స్ రాస్తున్నారు.

# 29 ఇన్స్ పెక్టర్ రిషి



హీరో, విలన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్...ఇలా పాత్ర ఏదైనా నటు డిగా మెప్పిస్తుంటారు నవీన్ చంద్ర. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లోనూ ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. తెలుగులో మంచి గుర్తింపు అందుకున్న నవీన్ చంద్ర..ఇటీవల జిగర్తాండ డబుల్ ఎక్స్ ఎల్ సినిమాతో తమిళ ప్రేక్షకులకూ బాగా దగ్గర య్యారు. దీంతో నేరుగా ఆయన లీడ్ రోల్‌లో కోలీవు డ్‌లో సినిమాలు, వెబ్ సిరీస్‌లు రూపొందు తున్నాయి. ఈ క్రమంలో వస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ఇన్స్ పెక్టర్ రిషి. అమెజాన్ తమిళ్ ఒరిజినల్స్‌గా ఈ సిరీస్ ఈ నెల 29వ తేదీ నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోంది. హారర్ క్రైమ్ కథతో ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్ సిరీస్‌ను రూపొందించారు డైరెక్టర్ నందిని జె.ఎస్. మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్ దేవ్ లాహిరి నిర్మించారు. ఎలాంటి క్లూ లేకుండా జరుగుతున్న హత్య లను ఇన్వెస్టిగేట్ చేసే పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నవీన్ చంద్ర ఈ వెబ్ సిరీస్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్నారు. అంతు చిక్కని ఈ హత్యల వెనుక ఎవరు న్నారు అనేది సస్పెన్స్, హారర్ అంశాలతో ఆసక్తికరంగా ఇన్‌స్పెక్టర్ రిషిలో తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్‌లో సునైన, కన్నా రవి, మాలిని జీవరత్నం, శ్రీకాంత్ దయా ల్, కుమార్ వేల్ కీలక పాత్ర ల్లో నటిస్తున్నారు.

# కిరణ్ అబ్బవరం, రహస్యల నిశ్చితార్థం



హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య నిశ్చితార్థం ఘనంగా జరిగింది. హైదరాబాద్ గండిపేట్‌లోని ఓ రిసార్ట్‌లో మిత్రులు, కుటుంబ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం ఫొటోస్‌తో కూడిన పోస్టులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. ఈ కొత్త జంటకు సెలబ్రిటీలు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటూ విశెస్ చెబుతున్నారు. ఆగస్టులో కిరణ్ అబ్బవరం, రహస్య పెళ్లికి ముహూర్తం పెట్టుకున్నారు. పెళ్లి తేదీని త్వరలో ప్రకటించబోతున్నారు. కిరణ్ అబ్బవరం, రహస్య కలిసి రాజా వారు రాణి గారు అనే సినిమాలో నటించారు. ఈ సినిమా మంచి సక్సెస్ అయ్యింది. ఈ సినిమా షూటింగ్ టైమ్ నుంచే కిరణ్ అబ్బవరం, రహస్య ప్రేమలో ఉన్నారు. ఇప్పుడు పెద్దల సమక్షంలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.

# మార్చి 15న రవికుల రఘురామ



పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్ తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం 'రవికుల రఘు రామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబ ద్ధత ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మాణంలో.. ట్యాలెంటెడ్ డైరెక్టర్ చంద్రశేఖర్ కానూరి దర్శక త్వంలో ఈ చిత్రం రూపొందింది. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్శిక జంటగా నటిస్తున్నారు. మంచి వినో దాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ తన సృజనాత్మకత మొత్తం జోడించి ఈ కథకి ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో హీరోయిన్లు కూడా మంచి పెర్ఫామెన్స్ అందించారు. వీరందరితో పాటు ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా పనిచేస్తున్న సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందించారు. తన సంగీతాన్ని ఈ చిత్రానికి ఒక సోల్ గా మార్చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన 'చందమామే' అనే బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ అలాగే ప్రాణాలే రెండు పాటలు బాగా పాపులర్ అయ్యాయి.

# మానవత్వం చాటుకున్న యంగ్ ప్రొడ్యూసర్



బేబి మూవీతో గతేడాది బ్లాక్ బస్టర్ మూవీ దక్కించుకున్నారు యంగ్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. ఇప్పుడాయన పలు క్రేజీ ప్రాజెక్ట్స నిర్మిస్తూ టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీ అవుతున్నారు. ప్రొడ్యూసర్‌గా సినిమా మీద ప్యాషన్‌తో పాటు హ్యూమానిటీ విషయంలో ఎస్ కేఎన్ ముందుంటు న్నారు. ఇటీవల దర్శకుల సంఘం ఎన్నికల్లో సంఘ సభ్యుల సంక్షేమ కార్యక్రమాల కోసం 10 లక్షల రూపాయల డొనేట్ చేశారు ఎస్ కేఎన్. ఇప్పుడు రోడ్డు ప్రమాదానికి గురైన ఎన్టీఆర్ అభిమానికి అండగా నిలబడ్డారు. అతనిది పేద కుటుంబం కావడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియా ద్వారా విరాళాల కోసం రిక్వెస్ట్ చేశారు. ఈ రిక్వెస్ట్ కు స్పందించిన ఎస్ కేఎన్ 50 వేల రూపాయలు తన వంతు సహాయంగా పంపించారు. ఎప్పుడూ వేదికల మీద సరదాగా పంచు లతో, ప్రాసలతో మాట్లాడుతూ నవ్వించే ఎస్ కేఎన్ లో ఇలాంటి స్పందించే మనసు, మానవత్వం ఉండ టం మరో కోణం అనుకోవచ్చు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044